# తొలి అక్షరం

తెలుగు దిన పత్రిక

చైర్మెన్ & చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 01 సంచిక - 287 పేజీలు - 6 శనివారం 07 సెప్టెంబర్ 2024



**విలేకరులు కావలెను**

తొలి అక్షరం తెలుగు దిన పత్రిక

వినూత్నంగా వెలువడుతూ, విశేష ప్రజాధరణ పొందుతున్న తొలి అక్షరం తెలుగు దినపత్రికకు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలలో విలేకరులు కావలెను.ఆసక్తి గల అభ్యర్థులు తమ బయోడేటాను tholiaksharam@gmail.comకి మెయిల్ చేయగలరు. సీనియర్లకు ప్రాధాన్యం, కొత్తవారికి కూడా అవకాశం,నియామకాలు జరుగుతున్నాయి వెంటనే సంప్రదించండి.




**● విపత్తు నిర్వహణ నిధి నుంచి రూ.3,448 కోట్ల సాయం ● సుమారు 5,438 కోట్ల నష్టం జరిగినట్టు సీఎం రేవంత్ వెల్లడి**

# వరదలతో దెబ్బతిన్న రాష్ట్రాలకు కేంద్రం చేయూత

**తొలి అక్షరం/హైదరాబాద్, సెప్టెంబర్ 06:** ఇటీవల కురిసిన భారీ వర్షాలతో అతలాకుతలం అయిన తెలుగు రాష్ట్రాలు ఆంధ్రప్రదేశ్, తెలంగాణలకు కేంద్ర ప్రభుత్వం భారీ సాయం ప్రకటించింది. విపత్తు నిర్వహణ నిధి నుంచి రూ.3,448 కోట్లను కేంద్రం కేటాయించింది. తక్షణ సహాయం అందించడానికి ప్రక్రియ జరుగుతోందని, ఈ నిధుల్లో కేంద్రం వాటా కూడా ఉందని కేంద్ర వ్యవసాయ శాఖా మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ప్రకటించారు. రెండు రాష్ట్రాల్లో సంభవించిన వరదల సహాయ కార్యక్రమాలకు నిధులు విడుదల చేయనున్నట్లు ఆయన తెలిపారు. కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ఇవాళ శుక్రవారం తెలంగాణలోని వరద ప్రభావిత ప్రాంతాలను పరిశీలించారు. సామాన్య ప్రజలు, రైతులతో సమావేశమై సమస్యలపై చర్చించారు. అంతకు ముందు ఆయన ఆంధ్రప్రదేశ్‌లో కూడా పర్యటించారు. చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తి సమర్థతతో పని చేస్తోందని ఆయన వ్యాఖ్యానించారు. కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌కి పూర్తి మద్దతు ఇస్తుందని ప్రకటనలో శివరాజ్ సింగ్ చౌహాన్ స్పష్టం చేశారు. రాష్ట్రంలో వరద నష్టం తీవ్రంగా ఉందని, తక్షణ సాయంతో పాటు శాశ్వత పునరుద్ధరణ పనులకు తగిన నిధులు కేటాయించాలని కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి శివ్‌రాజ్‌సింగ్ చౌహాన్‌ను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కోరారు. రాష్ట్రంలో వరదల వల్ల సుమారు 5,438 కోట్ల నష్టం జరిగినట్టు ప్రాథమికంగా అంచానా వేసినట్టు

వివరాలు 2లో

## టిపిసిసి చీఫ్‌గా మహేష్ కుమార్ గౌడ్..



**తొలి అక్షరం/హైదరాబాద్, సెప్టెంబర్ 06:** తెలంగాణ కొత్త పిసిసి చీఫ్ గా మహేష్ కుమార్ గౌడ్ నియమితులయ్యారు.. ఈ మేరకు ఎఐసిసి ప్రధాన కార్యదర్శి కె సి వేణుగోపాల్ ఒక ప్రకటన విడుదల చేశారు.. ఇప్పటి వరకూ ఈ పదవిలో ఉన్న రేవంత్ ముఖ్యమంత్రి కావడం, అలాగే అతని పదవీకాలం ముగియడంతో కొత్తబాస్ ను నియమించాల్సిన పరిస్థితి ఏర్పడింది. దీంతో కాంగ్రెస్ అధిష్టానం రేవంత్ తో సహ ఇతర ముఖ్య నేతలతో చర్చలు జరిపి మహేష్ కుమార్ పేరును ఖరారు చేసింది.

## ఆర్టికల్-370 ముగిసిన అధ్యాయం: అమిత్ షా



**తొలి అక్షరం/హైదరాబాద్, సెప్టెంబర్ 06:** ఆర్టికల్-370 అనేది ముగిసిన అధ్యాయమని కేంద్ర హెూం మంత్రి అమిత్ షా కశ్మీర్ పర్యటనలో స్పష్టం చేశారు. దాన్ని తిరిగి తీసుకురావడం జరగదని తేల్చిచెప్పారు.370వ అధికరణను తిరిగి తీసుకొస్తామని నేషనల్ కాన్ఫరెన్స్ పార్టీ మేనిఫెస్టోలో ప్రకటించడంతో షా వ్యాఖ్యలు ఆసక్తికరంగా మారాయి. కాగా.. జమ్మూకశ్మీర్లో 2014 తర్వాత తొలిసారిగా ఈ నెలలో ఎన్నికలు జరగనున్నాయి. వచ్చే నెల 8న ఫలితాలు వెల్లడవుతాయి.

## నేనూ రైతునే.. వారి పరిస్థితులు బాగా తెలుసు : కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్



**తొలి అక్షరం/ఖమ్మం, సెప్టెంబర్ 06:** ఖమ్మం పరిసరాల్లోని వరద ప్రభావిత ప్రాంతాల్లో కేంద్ర మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ పర్యటించారు. మరో కేంద్ర మంత్రి బండి సంజయ్‌తో కలిసి వరద ముంపు ప్రాంతాల్లో ఏరియల్ సర్వే చేపట్టారు. అనంతరం ఖమ్మంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడారు. కేంద్రం తరఫున వరద బాధితులకు అండగా నిలుస్తామని హామీ ఇచ్చారు. 'భారీ వరదలతో రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నారు. సంక్షోభ పరిస్థితుల్లో వారికి కేంద్రం అండగా నిలుస్తుంది.గత ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వ నిధులను దారి మళ్లించింది. ఎస్‌డీఆర్‌ఎఫ్ నిధులను సరిగ్గా వియోగించుకోలేదు. నేను కూడా రైతునే.. రైతుల పరిస్థితి బాగా తెలుసు.వరదల కారణంగా వరి, ఇతర పంటలు బాగా దెబ్బతిన్నాయి. గతంలో ఎప్పుడూ ఇలాంటి పరిస్థితులు చూడలేదు. పశువులు, ఇతర మూగ జీవాలు ప్రాణాలు కోల్పోయాయి. కేంద్ర ప్రభుత్వం తరఫున వరద బాధితులకు అండగా నిలుస్తాం" అని శివరాజ్ సింగ్ చౌహాన్ హామీ ఇచ్చారు.

## తెలంగాణ ఉద్యమ కెరటం 'జిట్టా'..

# మృత్యువుతో పోరాడి తుది శ్వాస



**తొలి అక్షరం/భువనగిరి, సెప్టెంబర్ 06 :** బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు, తెలంగాణ ఉద్యమకారుడు జిట్టా బాలకృష్ణారెడ్డి కన్నుమూశారు. బ్రెయిన్ ఇన్‌ఫెక్షన్‌తో బాధపడుతున్న ఆయన గత కొంతకాలంగా సికింద్రాబాద్ యశోద దవాఖానలో చికిత్స పొందుతున్నారు. పరిస్థితి విషమించడంతో శుక్రవారం ఉదయం తుదిశ్వాస విడిచారు. దీంతో ఆయన భౌతికకాయాన్ని కుటుంబ సభ్యులు భువనగిరికి తరలించారు. సాయంత్రం 4 గంటలకు పట్టణ శివార్లలోని మగ్గంపల్లి రోడ్డులో ఉన్న తమ ఫామ్‌హౌస్‌లో అంత్యక్రియలు నిర్వహిస్తామని వెల్లడించారు.తెలంగాణ ఉద్యమకారుడిగా జిట్టా బాలకృష్ణారెడ్డికి గుర్తింపు ఉంది. బీఆర్ఎస్ ఆవిర్భావం తర్వాత జిట్టా పార్టీ అనుబంధ యువజన సంఘానికి రాష్ట్ర అధ్యక్షుడిగా పనిచేశారు. కానీ, 2009 అసెంబ్లీ ఎన్నికల సమయంలో టికెట్ దక్కకపోవడంతో పార్టీ నుంచి బయటకు వచ్చిన ఆయన ఇండిపెండెంటుగా పోటీ చేసి ఓడిపోయారు. 2014, 2018 ఎన్నికల్లో పోటీ చేసిన ఆయన ఓటమి చవిచూశారు.2009లో నాటి సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. వైఎస్సార్ హఠాన్మరణం తర్వాత కాంగ్రెస్ నుంచి బయటకు వచ్చి.. వైసీపీలో చేరారు. అయితే లోక్‌సభలో వైఎస్ జగన్ తెలంగాణ వ్యతిరేక విధానాన్ని తీసుకోవడంతో అక్కడి నుంచి కూడా బయటపడి సొంతంగా యువ తెలంగాణ పార్టీని నెలకొల్పి కార్యక్రమాలు చేపట్టారు. అనంతరం నల్లగొండ-వరంగల్-ఖమ్మం పట్టభద్రుల నియోజకవర్గానికి జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో తమ పార్టీ తరఫున పాల్గొన్నారు. తీరా పార్టీని ఢిల్లీలో బీజేపీ పెద్దల సమక్షంలో బీజేపీలో విలీనం చేశారు. రాష్ట్రంలో అధ్యక్షుని మార్పు జరిగాక జిట్టాను బీజేపీ నుంచి సస్పెండ్ చేశారు. భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. అయితే నెల రోజులు కూడా గడువక ముందే గతేడాది అక్టోబర్ 20న బీఆర్ఎస్‌లో చేరారు. దీంతో 14 ఏండ్ల తర్వాత మళ్లీ సొంత గూటికి చేరుకున్నారు. ఇంతలోనే అనారోగ్యం బారినపడిన ఆయన హఠాన్మరణం చెందారు.



## ఎర్రవెల్లి ఫామ్‌హౌజ్‌లో

# కేసీఆర్ చండీ యాగం

**తొలి అక్షరం/సిద్దిపేటజిల్లా, సెప్టెంబర్ 06 :** గజ్వేల్ ఎర్రవల్లిలోని వ్యవసాయ క్షేత్రంలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ దంపతులు నవగ్రహ యాగం, చండీ యాగం నిర్వహిస్తు న్నారు. యాగానికి సంబంధించి శుక్రవారం(సెప్టెంబర్6)10 గంటల నుంచి వేద పండితులతో పూజలు ప్రారంభించారు. ఈ యాగంలో ఎమ్మెల్సీ కవిత కూడా పాల్గొనున్నారని సమాచారం.రాజకీయంగా ప్రతికూల వాతావరణం ఏర్పడటం, కేసుల ఇబ్బందుల కారణంగా పండితుల సూచన మేరకు కేసీఆర్ యాగం చేస్తున్నట్లు పార్టీ వర్గాలు చెబుతు న్నాయి. కాగా, కేసీఆర్ కూతురు, కల్వకుంట్ల కవిత ఐదు నెలలు ఢిల్లీ లిక్కర్ కేసులో జైలులో ఉండి ఇటీవల సుప్రీం కోర్టు బెయిల్ ఇవ్వడంతో విడుదలైన విషయం తెలిసిందే.

# రాష్ట్ర ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు : సీఎం రేవంత్ రెడ్డి

**తొలి అక్షరం/హైదరాబాద్, సెప్టెంబర్ 06 :** వినాయక చవితి పర్వదినం సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. వాడ వాడల వెలిసే గణేష్ మండపాలలో భక్తి శ్రద్దలతో పూజలు నిర్వహించాలన్నారు. ఈ నవరాత్రుల సందర్భంగా హైదరాబాద్ సహా అన్ని జిల్లా కేంద్రాల్లో ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారు లను అప్రమత్తం చేశారు. భక్తుల రద్దీ ఎక్కువగా ఉండే మండ పాల వద్ద తగిన జాగ్రత్తలు తీసుకోవాలని పోలీస్ అధికారులను సీఎం ఆదేశించారు. ఈ ఏడాది వినాయకుని మండపాలకు ప్రభుత్వం ఉచిత విద్యుత్ అందిస్తుందని సీఎం ఇప్పటికే ప్రకటించారు.



## ఏపీ,తెలంగాణకు వరద సాయం ప్రకటించిన కేంద్రం..

**తొలి అక్షరం/హైదరాబాద్, సెప్టెంబర్ 06:** తెలుగు రాష్ట్రాలను భారీ వర్షాలు ముంచెత్తిన వేళ..ఏపీ, తెలంగాణకు రూ.3,300 కోట్లను తక్షణ సహాయక చర్యల కోసం కేంద్ర ప్రభుత్వం సాయంగా విడుదల చేసినట్లు ప్రకటించింది.ఇప్పటికే కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి శివరాజ్సింగ్ చౌహాన్తో పాటు, కేంద్ర బృందం తెలుగు రాష్ట్రాల్లో పర్యటించి వరదల కారణంగా జరిగిన నష్టాన్ని పరిశీలించారు.

## నితీశ్ కుమార్ మళ్లీ పక్కచూపులు!

**తొలి అక్షరం/హైదరాబాద్, సెప్టెంబర్ 06:** బిహార్లో సీఎం నితీశ్ కుమార్ మళ్లీ పక్కచూపులు చూస్తున్నారన్న ఊహాగానాలు జోరందుకున్నాయి. విపక్ష ఆర్జేడీ నేత తేజస్వీ యాదవ్తో నితీశ్ భేటీ వార్తలు ఈ ప్రచారానికి బలంచేకూర్చాయి.ఈ ఊహాగానాల మధ్య బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా 2 రోజులు బిహార్లో పర్యటిస్తుండడంతో రాజకీయాలు మరింత వేడెక్కించాయి. అయితే, నితీశ్-తేజస్వీల భేటీ కేవలం సమాచార కమిషనర్ నియామకంపైనే అని అధికార వర్గాలు చెబుతున్నాయి.

## కాంగ్రెస్లోకి చేరిన వినేశ్ ఫోగట్, బజరంగ్ పునియా



**తొలి అక్షరం/హైదరాబాద్, సెప్టెంబర్ 06:** హర్యానా అసెంబ్లీ ఎన్నికల వేళ కీలక పరిణామం చోటు చేసుకుంది. ముందుగా ఊహించినట్లే స్టార్ రెజ్లర్లు వినేశ్ ఫోగట్, బజరంగ్ పునియా కాంగ్రెస్ పార్టీలో చేరారు.శుక్రవారం మధ్యాహ్నం ఆ పార్టీ జనరల్ సెక్రటరీ కేసీ వేణుగోపాల్ సమక్షంలో హస్తం పార్టీలో చేరారు. స్టార్ రెజ్లర్లకు కేసీ వేణుగోపాల్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఢిల్లీలోని కాంగ్రెస్ ప్రధాన కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు పవన్ ఖేరా, హర్యానా కాంగ్రెస్ చీఫ్ ఉదయ్భాను పలువురు పాల్గొన్నారు.

## ప్రభుత్వానికి నివేదికను సమర్పించిన కలెక్టర్లు

**తొలి అక్షరం/ఖమ్మం, సెప్టెంబర్ 06:** తెలంగాణ లో భారీ వర్షాల కారణంగా రాష్ట్రంలో 7వేల ఇళ్లు కూలిపోయాయని ప్రభుత్వానికి కలెక్టర్లు రిపోర్ట్ ఇచ్చారు. కొన్ని పూర్తిగా కొన్ని పాక్షికంగా దెబ్బతిన్నాయని తెలిపారు. దీంతో బాధితులకు ఇందిరమ్మ గృహాలు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. కూలిన ఇళ్లలో ఎక్కువగా ఖమ్మం, భద్రాద్రి జిల్లాల్లోనే ఉన్నాయి. ఇందిర మ్మ ఇళ్ల స్కీమ్ కింద స్థలం ఉంటే రూ. 5లక్షలు, లేని వారికి స్థలం,రూ. 5లక్షలు ఇస్తామని ప్రభుత్వం గతంలో ప్రకటించింది.

## తప్పనిసరి పరిస్థితుల్లో సచివాలయానికి వెళ్లాల్సి వచ్చింది: బండి సంజయ్

**తొలి అక్షరం/హైదరాబాద్, సెప్టెంబర్ 06:** భారీ వర్షాలు, వరదల వల్ల తెలుగు రాష్ట్రాలు బాగా నష్టపోయాయని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. అన్ని అంశాలు కేంద్రం దృష్టిలో ఉన్నాయన్నారు.తెలంగాణ ప్రభుత్వం నివేదిక అందిందని చెప్పారు. నివేదికలను పరిశీలించి నిబంధనల ప్రకారం తెలంగాణ, ఏపీకి కేంద్రం సహాయం చేస్తుందని చెప్పారు. హెూటల్ హరిత ప్లాజాలో మంత్రి సంజయ్.. మీడియాతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. ఇది రాజకీయాలతో కూడిన సమస్య కాదని, ప్రజలు కష్టాల్లో ఉన్నప్పుడు సహాయం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉంటుందని అన్నారు."ఎస్డీఆర్ఎఫ్ నిధులు రూ.1,345 కోట్లు ఉన్నాయి. గత ప్రభుత్వం ఈ నిధులను వాడుకోలేకపోయింది. ఈ విషయాన్ని కేంద్రం దృష్టికి తీసుకెళ్తాం. తెలంగాణను అన్ని విధాలుగా ఆదు కుంటామని కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ చెప్పారు. ప్రజ లు ఇబ్బందుల్లో ఉన్నారు కాబట్టి.. రాజకీయాలను పక్కనపెట్టి తప్పనిసరి పరిస్థితుల్లో సచివాలయానికి వెళ్లాను. గతంలో వరదలు వచ్చిన్నప్పుడు ఎప్పుడూ గత ప్రభుత్వం కేంద్రమంత్రుల్ని పిలవలేదు.. కలవలేదు"అని బండి సంజయ్ అన్నారు.



## వరదలతో దెబ్బతిన్న రాష్ట్రాలకు కేంద్రం చేయూత

(మొదటి పేజీ తరువాయి)

వివరించారు. ఎన్డీఆర్ఎఫ్ నిధుల విడుదల విషయంలో మార్గదర్శకాలను సడలించాలని కోరారు. సచివాలయంలో కేంద్ర మంత్రికి వరద ప్రభావం, నష్టాన్ని ముఖ్యమంత్రి, అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఆంధ్రప్రదేశ్కు ఎలాంటి సాయం చేస్తారో తెలంగాణకూ అదే స్థాయిలో చేయాలని, రెండు రాష్ట్రాలనూ ఒకే విధంగా చూడాలని సీఎం కోరారు. పలు జిల్లాల్లో ఒక్క రోజే 40 సెం.మీ వర్షంకురిసిందని, వరద ప్రభావిత జిల్లాల్లో పరిస్థితి దారుణంగా ఉందని సీఎం చెప్పారు. రహదారులు, ఇళ్లు, బ్రిడ్జిలు పూర్తిగా దెబ్బతిన్నాయని.. రాకపోకలు స్తంభించాయని సీఎం తెలిపారు. ప్రభావిత ప్రాంతాల్లో తీవ్ర పంట నష్టం జరిగిందని.. పొలాలన్నీ రాళ్లు, ఇసుక మేటలతో నిండిపోయాయని వివరించారు. తక్షణ సాయంగా రాష్ట్ర ప్రభుత్వం తరపున బాధిత కుటుంబాలకు రూ.10వేలు పంపిణీ చేస్తున్నట్లు కేంద్ర మంత్రికి సీఎం చెప్పారు. కేంద్ర మంత్రి బండి సంజయ్, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సీఎస్ శాంతికుమారి వివిధ శాఖల ఉన్నతాధికారులు సమావేశంలో పాల్గొన్నారు. ఇవాళ తెలంగాణలో వరద నష్టంపై సచివాలయంలో కేంద్రమంత్రి శివరాజ్ చౌహాన్తో సీఎం రేవంత్ రెడ్డి, అధికారుల సమావేశం ముగిసింది. రాష్ట్రంలో జరిగిన వరద ప్రభావిత ప్రాంతాల దృశ్యాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్, ఫోటో ఎగ్జిబిషన్ ద్వారా వివరించారు. పలు జిల్లాల్లో ఒకే రోజు అత్యధికంగా 40 సెం.మీ వర్షం కురిసిందని కేంద్ర మంత్రికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. వరద ప్రభావిత జిల్లాలోని గ్రామాల్లో పరిస్థితి దారుణంగా ఉందని వివరించారు. ఇక రోడ్లు, ఇళ్లు, బ్రిడ్జిలు పూర్తిగా దెబ్బతిన్నాయని, రాకపోకలు స్తంభించాయని ఆయన తెలిపారు. తక్షణ సాయంగా రాష్ట్ర ప్రభుత్వం తరపున బాధిత కుటుంబాలకు రూ.10వేలు పంపిణీ చేస్తున్నామని పేర్కొన్నారు. ప్రభావిత ప్రాంతాల్లో తీవ్ర పంట నష్టం జరిగిందని, పొలాలన్నీ రాళ్లు, ఇసుక మేటలతో నిండిపోయాయని అధికారులు పరిస్థితిని వివరించారు.

# బాధితురాలిని పరామర్శించే తీరిక సీఎంకు లేదా?: హరీశ్‌రావు

**తొలి అక్షరం/హైదరాబాద్, సెప్టెంబర్ 06:** గాంధీ ఆస్పత్రిలో ఆసిఫాబాద్ జిల్లా జైనూర్ ఘటన బాధితురాలిని భారాస నేతలు పరామర్శించారు. ఆస్పత్రికి మాజీ మంత్రులు హరీశ్రావు, సబితా ఇంద్రారెడ్డి, సునీతా లక్ష్మారెడ్డి, తలసాని శ్రీనివాస్యాదవ్, మల్లారెడ్డి వెళ్లారు.అందుతున్న చికిత్సపై వైద్యులతో మాట్లాడారు. అనంతరం మాజీ మంత్రులు మీడియాతో మాట్లాడారు.ఇది అత్యంత పాశవిక ఘటన అని మాజీ మంత్రి హరీశ్రావు అన్నారు. రాష్ట్రంలో ఇలాంటివి నిత్యకృత్యమయ్యాయని ఆరోపించారు. బాధితురాలిని పరామర్శించే తీరిక కూడా సీఎంకు లేదా అని ప్రశ్నించారు. ఆమెకు రూ.10లక్షల పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. "రాష్ట్ర ప్రభుత్వం మొద్దునిద్ర వీడటం లేదు. 9 నెలల కాంగ్రెస్ పాలనలో మహిళలపై చాలా అత్యాచారాలు జరిగాయి. గత పదేళ్లు తెలంగాణను కేసీఆర్ అద్భుతంగా పాలించారు. శాంతిభద్రతలను పటిష్ఠంగా అమలు చేశారు. ఇప్పుడు హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ను దెబ్బతీస్తున్నారు. రాష్ట్ర



ప్రతిష్ఠ మసకబారుతోంది. స్మగుల్డ్ వెపన్స్ బయటపడుతున్నాయి. ఒకప్పుడు బిహార్లో ఉండే నాటు తుపాకులు.. తెలంగాణలో రాజ్యమేలుతున్నాయి. కేంద్రహెూంశాఖ జోక్యం చేసుకుని రాష్ట్రంలో రక్షణ వ్యవస్థను పటిష్ఠం చేయాలి. ప్రశ్నిస్తే అక్రమ కేసులు పెడుతున్నారు. వరద నిర్వహణ, సహాయం, రుణమాఫీ, విద్యా వ్యవస్థ నడపటంలో ప్రభుత్వం విఫలమైంది"అని హరీశ్రావు ఆరోపించారు."జైనూర్ ఘటనను అందరూ ఖండించాలి. 8 నెలల్లో శాంతిభద్రతలను గాలికొదిలేశారు. మహిళల పట్ల ఈ ప్రభుత్వంలో చులకన భావం కనిపిస్తోంది. ఇలాంటి ఘటనలపై కనీసం స్పందించే తీరిక సీఎంకు లేదు. ఈ తరహా కేసులను పరిష్కరించి బాధితులకు సత్వర న్యాయం జరిగేందుకు ఫాస్ట్ట్రాక్ కోర్టులను ఏర్పాటు చేయాలి"- సబితా ఇంద్రారెడ్డి "ఈ ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నాం. ప్రభుత్వం పరామర్శలకే పరిమితం అవుతోంది తప్ప న్యాయం జరిగేలా చూడటం లేదు. ఈ ఘటనకు కారకులను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలి": సునీతా లక్ష్మారెడ్డి


## వరదల్లో మృతులు 16 మంది కాదు 31మంది : కేటీఆర్



**తొలి అక్షరం/హైదరాబాద్, సెప్టెంబర్ 06:** రాష్ట్రంలో కురిసిన భారీ వర్షాలకు వచ్చిన వరదల్లో మృతి చెందింది 16 మంది కాదని, 31 మంది అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు.పార్టీ వద్ద మృతుల పూర్తి వివరాలు ఉన్నాయని పేర్కొన్నారు. రష్యాలో ఉన్న ఆయన శుక్రవారం ట్విట్టర్ వేదికగా మృతుల వివరాలను పోస్టు చేశారు. వరదల్లో మృతి చెందిన వారి తుది జాబితాను విడుదల చేయడంలో సీఎంఓ ఎందుకు మౌనంగా ఉందని ప్రశ్నించారు. ప్రజలకు మృతుల పేర్లు, వివరాలు తెలియాల్సి ఉందన్నారు. ఇది కేవలం నిర్వహణ లోపం మాత్రమే కాదు, తెలంగాణ ప్రజల కష్టాలను అపహాస్యం చేయడమేనన్నారు. కేవలం 16 మంది మాత్రమే మరణించారని ప్రభుత్వం ఎలా నిర్ధారణకు వచ్చిందో చెప్పాలన్నారు. గతంలో సీఎం రేవంత్ రెడ్డి డిమాండ్ చేసిన విధంగా ఒక్కో మృతుడి కుటుంబానికి రూ.25 లక్షలు ఎందుకు పంపిణీ చేయడం లేదో కూడా వివరించాలని డిమాండ్ చేశారు.

## ఆప్ సంచలన నిర్ణయం.. ఒంటరిగానే బరిలోకి!

**తొలి అక్షరం/ఢిల్లీ, సెప్టెంబర్ 06:** హర్యానా అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి.. ఆప్ పార్టీ సంచలన నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఆప్, కాంగ్రెస్ పార్టీ ల మధ్య పొత్తు కుదరక పోవడంతో ఆప్ ఈ నిర్ణయం తీసుకుంది.దీంతో ఒంటరిగానే ఆప్ పార్టీ బరిలోకి దిగాలని యోచిస్తున్నట్లు తెలుస్తోంది. ఇటీవల జరిగిన లోకసభ ఎన్నికలలో రెండు పార్టీలు పొత్తు పెట్టుకున్నప్పటికీ.. ఆప్ ఆశించిన స్థాయిలో ప్రజల మద్దతు కూడగట్టలేకపోయింది.ఈ నేపథ్యంలోనే హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ.. ఆప్ కు ఎక్కువ సీట్లు ఇవ్వడానికి మొగ్గు చూపడం లేదు.కేవలం 5-6 సీట్లు మాత్రమే ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నట్లు తెగేసి చెప్పింది. అయితే కాంగ్రెస్ ను ఆప్ 10 సీట్లు కోరింది. ఎంతకూ ఈ పొత్తు కుదరకపోవడంతో.. ఒంటరిగానే బరిలోకి దిగాలని ఆప్ నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. కాగా, హర్యానాలో మొత్తం 90 అసెంబ్లీ స్థానాలుండగా.. అక్టోబర్ 5 న ఎన్నికలు జరగనున్నాయి. అదే నెల 8 న ఫలితాలు విడుదల చేయనున్నారు.



## జైనూరు ఘటనపై ప్రభుత్వం సీరియస్.. చర్యలు ప్రారంభం

**తొలి అక్షరం/హైదరాబాద్, సెప్టెంబర్ 06:** జైనూరు ఘటనపై ప్రభుత్వం సీరియస్ అయింది. విచారణ అధికారి, డీఎ అసిఫాబాద్ డీఎస్పీ సదయ్యపై విమర్శలు రావడంతో వేటు వేసింది. ఆయన్ను బదిలీ చేసి..కొత్త డీఎస్పీగా కరుణాకర్ను నియమించింది. ఈ మేరకు శుక్రవారం ఉత్తర్వుల జారీ చేసింది. కాగా, ఆసిఫాబాద్ జిల్లా జైనూరులో గిరిజన మహిళపై ఆటో డ్రైవర్ అత్యాచార యత్నం చేసిన విషయం తెలిసిందే. దీంతో బాధిత మహిళ, నిందితుడి తరపు వర్గాల మధ్య ఘర్షణ జరిగింది.ఈ కేసును ఫాస్ట్ ట్రాక్ కోర్టులో విచారణ చేపట్టాలని పోలీస్ ఉన్నతాధికారులు నిర్ణయించారు. ఇప్పటికే నిందితుడిని అరెస్టు చేసిన పోలీసులు పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. బాధితురాలికి గాంధీ ఆస్పత్రిలో చికిత్స అందిస్తున్నారు. కేసు తీవ్రత దృష్ట్యా డీఎస్పీ నేతృత్వంలోని ప్రత్యేక బృందం ఈ కేసును దర్యాప్తు చేస్తోంది. మరోవైపు, బుధవారం జైనూరులో ఇరు వర్గాల మధ్య ఘర్షణ నేపథ్యంలో పోలీసులు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టారు.

## జల్ సంచయ్ జన్ భగీదారీ కార్యక్రమాన్ని ప్రారంభించిన మోడీ

**తొలి అక్షరం/ఢిల్లీ, సెప్టెంబర్ 06:** ప్రధాని మోడీ శుక్రవారం గుజరాత్లో కొత్తగా 'జల్ సంచయ్ జన్ భగీదారీ' కార్యక్రమాన్ని ప్రారంభించారు. దీని క్రింద గుజరాత్ అంతటా దాదాపు 24,800 రెయిన్ వాటర్ హార్వెస్టింగ్లను నిర్మించనున్నారు.వర్షపు నీటిని సేకరించి, నీటి కొరత సమస్య నుంచి బయటపడటం దీని లక్ష్యం. కార్యక్రమం ప్రారంభం సందర్భంగా మాట్లాడిన మోడీ, నీటి సంరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని పిలుపునిచ్చారు. జీవులన్ని నీటి నుండి ఉద్భవించాయి, అందుకే నీటిని దానం చేయడం, పొదుపు చేయడం చాలా ముఖ్యం. నీటి సంక్షోభాలకు పరిష్కారాలను కనిపెట్టాలి. భవిష్యత్ తరాలను దృష్టిలో ఉంచుకుని నీటి సంరక్షణకు కృషి చేయాలని చెప్పారు.అలాగే, భారతదేశ సాంస్కృతిక చైతన్యంలో నీటి సంరక్షణ ఎల్లప్పుడూ అంతర్భాగం, నీటి కొరతను పరిష్కరించడానికి కొత్త, వినూత్న సాంకేతికతను అవలంబించాల్సిన సమయం ఆసన్నమైందని ప్రధాని అన్నారు. ఈ సందర్భంగా, ప్రస్తుతం పలు రాష్ట్రాల్లో వస్తున్న వరదలపై కూడా ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. గుజరాత్లో ఇంత భారీ వర్షాలు గతంలో ఎన్నడూ చూడలేదు. దేశంలోని మరికొన్ని రాష్ట్రాలు కూడా వరదలతో కొట్టుమిట్టాడుతున్నాయి. ఇలాంటి విపత్కర సమయాల్లో దేశ ప్రజలు ప్రతి ఒక్కరూ భుజం భుజం కలిపి సహాయం చేసుకుంటున్నారు. అన్ని శాఖలు కూడా వరదలపై సమన్వయంతో పని చేస్తున్నాయని మోడీ చెప్పారు.



## నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవంలో ప్రభుత్వ విప్ డోర్నకల్ శాసనసభ్యులు రాంచంద్రు నాయక్



తొలి అక్షరం/దంతాలపల్లి,సెప్టెంబర్6: దంతాలపల్లి మండలం బీరిశెట్టిగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త షేక్ జానీపాష కుమార్తెల నూతనపట్టు వస్త్రాలంకరణ మహోత్సవంలో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించిన ప్రభుత్వ విప్ డోర్నకల్ శాసనసభ్యులు రామచంద్రనాయక్,ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు దంతాలపల్లి మాజీ ఎంపీటీసీ నెమ్మది యాకన్న,కొమ్మినేని రవీందర్,కురుపాల్ రెడ్డి,గ్రామపార్టీ అధ్యక్షులు,యూత్ నాయకులు, నియోజకవర్గం నాయకులు, మండల నాయకులు, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

## పవన్ నేనున్న ఏం అధైర్యపడకు నేనున్నా

**- గాంధీ ఆసుపత్రిలో ప్రముఖ కళాకారుడు పవన్‌ను పరామర్శించిన హరీష్ రావు**



తొలి అక్షరం/ఇనుగుర్తి,సెప్టెంబర్6: ఇనుగుర్తి మండల కేంద్రానికి చెందిన ప్రముఖ కళాకారుడు ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్ గాంధీ హాస్పిటల్ లో చికిత్స పొందుతుండగా శుక్రవారం బిఆర్ఎస్ అగ్రనేత మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు పరామర్శించారు.పవన్ నేను అండగా ఉన్న ఏం అధైర్య పడవద్దని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.పవన్ ఆరోగ్య పరిస్థితిపై డాక్టర్లతో చర్చించారు.పవన్ తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో కాలుకు గజ్జె గట్టి గొంగడి భుజం వేసుకొని అనేక వేదికలపై ప్రజా ఉద్యమ చైతన్య గీతాలు ఆలపించి ప్రజల్ని ఎంతో మేల్కొల్పారు.

## రాకాసి తండా వరద బాధితులకు చీరలు పంపిణీ

**- స్వచ్ఛంద సేవకుడు గద్దల నాగేశ్వరరావు**



తొలి అక్షరం/తిరుమలాయపాలెం,సెప్టెంబర్6: ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఆకేరు ప్రవాహంతో నిరాశ్రయులైన రాకాసి తండా వరద బాధితులకు శుక్రవారం మండలంలోని కోక్కిరేణి గ్రామానికి చెందిన స్వచ్ఛంద సేవకుడు గద్దల నాగేశ్వరరావు తన సొంత ఖర్చులతో రాకాసి తండాలోని 80 కుటుంబాలకు చీరల పంపిణీ చేశారు. తహసిల్దార్ పివి రామకృష్ణ, ఎంపీడీవో షేక్ సిలార్ సాహెబ్,ఎంపీఓ సూర్యనారాయణ,ఏపీఎం అలివేలు మంగ,వివోఎల జిల్లా అధ్యక్షురాలు వేల్పుల సుశీల,మాజీ ఎంపీపీ బోడ మంగీలాల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## పిసిసి అధ్యక్షుడిగామహేష్ కుమార్ గౌడ్ నియామకం పట్ల హర్షం వ్యక్తం చేసిన కోమటిరెడ్డి



తొలి అక్షరం/కరీంనగర్ టౌన్, సెప్టెంబర్ 06: నూతన తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుగా బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ నియామకం పట్ల సుడా చైర్మన్, నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు.గత కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలో ఉమ్మడి రాష్ట్ర గిడ్డంగుల సంస్థకు మహేష్ కుమార్ గౌడ్ చైర్మన్‌గా నరేందర్ రెడ్డి డైరెక్టర్‌గా పనిచేశారు.అదే కార్పొరేషన్‌కు నరేందర్ రెడ్డి చైర్మన్‌గా పనిచేశారు.

## గ్రామాల్లో ఉన్న నాయకులు ప్రభుత్వ కార్యక్రమాల్లో ప్రజలతో పాటు పాల్గొనండి

**- నాయకులకు డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచందర్ నాయక్ విజ్ఞప్తి**

**- అన్ని ప్రభుత్వ కార్యక్రమాలలో గ్రామ నాయకులు పాల్గొనాలి**

**- డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ డాక్టర్ జాతర రామచంద్రనాయక్**



తొలి అక్షరం/మరిపెడ,సెప్టెంబర్6: మరిపెడ మండలం తండా ధర్మారం గ్రామంలో శుక్రవారం డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ డాక్టర్ జాతర రామచంద్రనాయక్ పర్యటించారు.ఈ సంధ్భంగా ఆయన మాట్లాడుతూ...ప్రతి కార్యకర్త వరద బాధితులకు అండదండగా ఎల్లవేళలా ఉండాలన్నారు.గ్రామాలలో ఉన్న అధికారులను సంప్రదించి ముఖ్యంగా వ్యవసాయ,విద్యుత్,మిషన్ భగీరథ,పంచాయతి రాజ్,ఇరిగేషన్,వైద్యశాఖ అధికారులను గ్రామాల్లోకి పిలిపించాలని కోరారు.మీరు దగ్గరుండి జరిగిన నష్టాన్ని అంచనా దానికి అనుగుణంగా పై అధికారులు స్పందించి భవిష్యత్తులో రాబోయే పరిణామాలకు ఇబ్బందులు లేకుండా ఉంటుందని తెలిపారు.అదే విధంగా సీజనల్ వ్యాధుల భారిన పడకుండా మీ గ్రామాల్లో ప్రజలను అప్రమత్తం చేసే కార్యక్రమం లో భాగంగా స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాన్ని ఈ పది రోజులు మీ గ్రామంలో విధిగా కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు నిర్వహించాలని పిలుపునిచ్చారు.

## సుద్ద ముక్కలపై వినాయకుడి ప్రతిమ చెక్కిన సంధ్య

**- మట్టి విగ్రహాలను ప్రతిష్టించాలని ప్రచారం**

**- మైక్రో ఆర్టిస్ట్ కాచవరపు సంధ్య**






తొలి అక్షరం/ చెన్నారావుపేట, సెప్టెంబర్6: చెన్నారావుపేట మండల కేంద్రంలోని సిద్ధార్థ హై స్కూల్ లో పనిచేస్తున్న కాచవరపు సంధ్య అనే ఉపాధ్యాయురాలు చాకు పీసులపై వినాయక దేవుళ్ళ లను చిత్రీకరణ శుక్రవారం చేశారు.వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా వాడవాడన మట్టి విగ్రహా లనే ప్రతిష్టించి పూజించాలని తన మైక్రో ఆర్టిస్టుతో వినాయక దేవుని చిత్రంతో పాటు మట్టి విగ్రహాలను పూజించాలనీ ఎకో ఫ్రెండ్లీ గణేష్,జై గణేష్ అంటూ నినాదాలు చాక్పీసు లపై అద్భుతంగా చిత్రీకరించడం జరిగింది.ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఉపాధ్యాయురాలు సంధ్యను సిద్ధార్థ విద్యాసంస్థల చైర్మన్ కంది గోపాల్ రెడ్డి,హెచ్ఎం అందెం కరుణాకర్ రెడ్డి,ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు.అనంతరం వారు మాట్లాడుతూ..తన మైక్రో ఆర్ట్ తో అద్భుతమైన కలను ప్రదర్శించడం అభినందనీయమన్నారు.విద్యార్థులు వివిధ కళా రంగం పై ఆసక్తిని పెంచుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో మేడి రమేష్ గౌడ్,వల్లవేణు, కృష్ణమోహన్,వైనాలా రాజు,బద్రు,జున్నుతుల కవిత, బొజ్జ స్వప్న,కుండే రోజా రాణి,సృజన,పొగాకుల రోజా, కేతిడీ గౌతమి,దొంతి స్రవంతి,రోజా లక్క శ్రావణి, ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.

## వరద ముంపు బాధితులకు నిత్యావసరాలు పంపిణీ



తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(సాంబ), సెప్టెంబర్6: మహబూబాబాద్ జిల్లాలో వరద భీభత్సవం బారిన పడి సర్వస్వం కోల్పోయిన కుంటుంబాలను ఆదుకొనేందుకు కిసాన్ పరివార్ అధినేత ననావత్ భూపాల్ నాయక్ పెద్ద ఎత్తున సహాయ కార్యక్రమాలు చేసేందుకు ముందుకు వచ్చారు.జిల్లా పోలీస్ సూపరిండెంట్ శ్రీ రాంనాథ్ ఆర్ కేకన్ కోరిక మేరకు జిల్లాలో ఆహార పదార్దాలు, నిత్యావసర వస్తువులు అందించనున్నారు.వరదల వల్ల సర్వస్వం కోల్పోయిన కురవి మండలం మోదుల గూడెం గ్రామంలోని 40 మందికి బియ్యం అందించారు.శుక్రవారం నిత్యవసర సరకులను డివై గిరి పంపిణి చేశారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ....వ్యవసాయ రంగంలో ఎన్నో విధాలుగా శాస్త్రీయ పద్ధతులు పాటిస్తూ,వ్యవసాయ ఉత్పత్తులను అంతర్జాతీయంగా ఎగుమతులు చేస్తున్న కిసాన్ పరివార్ ప్రయివేట్ లిమిటెడ్ వారు భూపాల్ నాయక్ ఆధ్వర్యంలో జిల్లాలో వరద ముంపు బాధితులకు సహాయం చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.కిసాన్ పరివార్ బాటలోనే పలువురు వ్యాపార,వాణిజ్య,స్వచ్ఛంద సంస్థలు, వ్యక్తులు తమకు తోచిన సహాయం అందించి వరద బాధితులను ఆదుకోవాలని డి.వై గిరి కోరారు.జిల్లాలో వరద భీభత్సవం మమ్మల్ని కలిచి వేసిందని,జిల్లా ప్రజలకు ఏ కష్టం వచ్చిన ఎప్పుడు ఆడుకొనే కిసాన్ పరివార్ ప్రయివేట్ లిమిటెడ్ చైర్మన్ భూపాల్ నాయక్ ముందు ఉంటాడని ఆయన చెప్పారు.ఈ కార్యక్రమంలో కిసాన్ పరివార్,భూపాల్ నాయక్, కురవి టీమ్ బాద్యులు గుగులోత్ భీమా నాయక్, హరిబాబు,మంగీలాల్,మదన్ తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణకై మట్టి వినాయకుడిని పూజిద్దాం



తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(సాంబ),సెప్టెంబర్6: తొర్రూర్ పట్టణ కేంద్రంలోని స్థానిక బస్టాండ్ సమీపంలో గల రేపటినుండి గణపతి నవరాత్రి ఉత్సవాలు ప్రారంభమవుతున్నాయనీ సాయి గణేష్ జ్యూవెలరీ ప్రొప్రైటర్ చల్వల సత్యనారాయణ శుక్రవారం తెలిపారు.ఈ సంధ్భంగా ఆయన మాట్లాడుతూ....ప్రతి ఒక్కరూ రంగులు అద్దిన వినాయకులను కాకుండా మట్టితో తయారుచేసిన వినాయకులను ప్రతి ఒక్కరూ పూజించాలని కోరారు.మట్టి వినాయకులను పూజించడం వల్ల ఖర్చు తక్కువ ఉండడమే కాకుండా పర్యావరణాన్ని కాపాడిన వారం అవుతామనిపేర్కొన్నారు.పలువురికి సాయి గణేష్ జ్యూవెలరీ యజమాని స్వయంగా మట్టి వినాయకులను తయారు చేపించి ప్రజలకు ఉచితంగా పంచి పెట్టడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఇమ్మడి రాంబాబు,బిజ్జాల వెంకటరమణ,తాటికొండ సదాశివరావు,ఉప్పాల నాగేశ్వరరావు,చౌడవరపు రాము,నాలం శ్రీనివాస్, సూర్య,వెంకటేశ్వర్లు,శ్రీరామ్,నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులతో కలిసి మధ్యాహ్నం భోజనం చేసిన డిఈఓ వి.రాజేశ్వర్







తొలి అక్షరం/దంతాలపల్లి, సెప్టెంబర్6: దంతాలపల్లి మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత మరియు ఎంపీపీఎస్ దాట్ల పాఠశాలలను జిల్లా విద్యాశాఖ అధికారి వి.రాజేశ్వర్ ఆకస్మికంగా సందర్శించటం జరిగింది.ఈ సందర్భంగా డిఈఓ మాట్లాడుతూ...ఇటీవల వచ్చిన తుఫాను తీవ్రతకు నష్టపోయిన వాటిని పరిశీలించారు.ఐఎఫ్పి బ్యాటరీస్,ఓపిఎస్‌ను సిపియూ,కంప్యూటర్ ఎలక్ట్రానిక్ వస్తువులు కేయాన్, ఆంపిల్ ఫ్లైయేర్,సౌండ్ బాక్స్,ప్రొజెక్టర్,బియ్యం,పాత అడ్మిషన్ రిజిస్టర్,టిసి బుక్స్,మార్కుల రిజిస్టర్, విద్యార్థుల నోట్ పుస్తకాలు,పాఠ్య పుస్తకాలు పూర్తిగా తడవడం జరిగినది.పై విషయాలలో పాఠ్యపుస్తకాలు కానీ నోటు పుస్తకాలు విషయంలో ఏంఆర్సి నుండి తీసుకోవాలని సూచించడం నిర్మాణానికి సంబంధించిన ప్రహరీ గోడ తదితర విషయాలకు సంబంధించి, ఉన్నతాధికారులకు నివేదిక ఇస్తానని తెలిపారు.పదవ తరగతి పిల్లలతో ముఖాముఖి మాట్లాడారు... విద్యార్థులు రాబోయే మార్చి పరీక్షలలో ఇప్పటినుంచి ప్రణాళిక బద్ధంగా ఉపాధ్యాయుల సూచనలు పాటిస్తూ ప్రతి ఒక్కరూ అన్ని సబ్జెక్టులో ఉత్తీర్ణతలు సాధించేలా కృషి చేయాలని అలాగే ప్రతి పాఠశాల నుంచి ముగ్గురు లేదా ఐదుగురు విద్యార్థులకు టెన్ బై టెన్ జిపిఏ వచ్చే విధంగా ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు.స్లోర్నర్స్ ఉన్నట్లయితే వారికి ప్రత్యేక ప్రణాళిక ద్వారా బోధన గావించాలని కోరారు. అనంతరం పిల్లలతో కలిసి మధ్యాహ్న భోజనం చేసి, సంతృప్తి వ్యక్తం చేశారు.ఉపాధ్యాయులతో అకాడమిక్ సంబంధిత విషయాల పై సమీక్ష నిర్వహించి సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ సందర్బంగా పిల్లల ప్రతిభా పాటవాలను పరీక్షించే సందర్భంలో తొమ్మిదవ తరగతి విద్యార్థి కె కిరణ్ రాసి చదివిన వాన కవిత ను వచ్చిన అధికారులు మెచ్చుకున్నారు.పాఠశాలకు సోషల్, పీడీ ఉపాద్యాయులను పాఠశాలకు సర్దుబాటు చేయడానికి కృషి చేస్తా అని హామి ఇచ్చారు.ఈ సందర్శనలో ఏ సి జి మందుల శ్రీరాములు పదవ తరగతి విద్యార్థులకు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది.ఈ సందర్శనాల్లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణయ్య,ఉపాధ్యాయులు ఆర్ విజయ్ కుమార్,జి స్వప్న,కె.రమేష్,ఎమ్.సునీత,సి.హెచ్ ప్రేమాకుమార్,కె రామయ్య,చిన్న బడి హెచ్ఎమ్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలి

**- సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ నాయకులు ఇరుగు అనిల్ డిమాండ్**



తొలి అక్షరం/నెల్లికుదురు,సెప్టెంబర్6: సమగ్ర సర్వేలు చేయించి నష్టపరిహారం చెల్లించాలని సిపిఐ(ఎంఎల్)న్యూ డెమోక్రసీ నాయకులు ఇరుగు అనిల్ డిమాండ్ చేశారు.శుక్రవారం గత నాలుగు రోజులుగా కురుస్తున్నఅతి భారీ వర్షాల వల్ల పంట నష్టపోయిన రైతులను,ఆస్తి నష్టం జరిగిన ప్రజలను ఆదుకోవాలని సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసి ఆధ్వర్యంలో మండలంలోని బ్రాహ్మణకొత్తపల్లి గ్రామంలో సర్వే నిర్వహించారు.ఈ సందర్భంగా అనిల్ మాట్లాడుతూ...పంటల దగ్గర కువెళ్లి పరిశీలించి సమగ్ర సర్వేను చేపట్టి పంట నష్ట పరిహారం తక్షణమే ప్రభుత్వం అందించాలని డిమాండ్ చేశారు. భారీ వర్షాల కారణంగా రైతులు అరుగాలం కష్టపడి వేసిన పంటలు మొత్తం వరదకు కొట్టుకుపోయి నేలమట్టం అయ్యాయని ఇసుక మేటలు వేసి పంటచేలు మునిగి పోయాయని,ఆందోళన వ్యక్తం చేస్తూ....కల్వర్టులు, కుంటలు,చెరువులు,కాలువలకు గండ్లు పడ్డాయని,వరి,మొక్కజొన్న,పత్తి మిరప, కంది అనేక పంటలు నేలమట్టం అయ్యి కొట్టుకు పోయాయని వారన్నారు.వరదలలో అనేకమంది ప్రజలు కొట్టుకుపోయి మృతి చెందారని పశువులు, మేకలు,గొర్రెలు వాహనాలు కొట్టుకుపోయాయని వారన్నారు.ఆస్తి నష్టం ప్రాణ నష్టంపంట నష్టంపశు పక్షాదుల నష్టం జరిగిందని దీనిపై ప్రభుత్వంస్పందించిసమగ్ర సర్వేలు జరిపి తక్షణమే ఎకరా పంట నష్టానికి 25 వేలు,మృతి చెందిన వారి కుటుంబాలకు 25 లక్షల ఎక్స్ గ్రేషియా పశు నష్టానికి 25 వేలు వాహనాల నష్టం అంచనా వేసి కార్మికుల్ని ఆదుకోవాలన్నారు.ఇప్పటికే ఏఐకేఎంఎస్ ఆధ్వర్యంలో కలెక్టర్, మంత్రులు, ముఖ్యమంత్రి స్థానిక అధికారుల దృష్టికి సమస్యల్ని తీసుకువెళ్లామని ప్రభుత్వం స్పందించి నష్టపరిహారం చెల్లించి నిరాశ్రయులుగా మిగిలిన ప్రజలనివెంటనేఆదుకోవాలని,దెబ్బతిన్న కాలువలకు చెరువులకు కుంటలకు మరమ్మత్తులు చేపట్టాలని ఆయనఅన్నారు.ఈ కార్యక్రమంలో ముంజల భిక్షపతిలు పాల్గొన్నారు.

## వరద బాధితులకు అండగా ఉంటాం

**- వరద బాధితులకు నిత్యవసర సరుకుల పంపిణీ**

**- కిసాన్ పరివార అధినేత నానావత్ భూపాల్ నాయక్, సిఐఓ డాక్టర్ వివేక్**

తొలి అక్షరం/మరిపెడ,సెప్టెంబర్6:వరద బాధితులకు అండగా ఉంటామని కిసాన్ పరివార అధినేత నానావత్ భూపాల్ నాయక్, సిఐఓ డాక్టర్ వివేక్ లు అన్నారు.మరిపెడ మండలంలోని ఉమ్మడి ఎల్లంపేట గ్రామ పంచాయితీ పరిధి బోట్యా తండ గ్రామ పంచాయితీలోని జమ్మికుంట తండాలో అకాల వర్షాల కారణంగా వరదలతో ఇండ్లు ఇండ్లల్లోని అన్ని వస్తువులు వరదల్లో కొట్టుకుపోయి నిరాశ్రయులైన వారికి కిసాన్ పరివార్ సంస్థ అధినేత భూపాల్ నాయక్ ఆదేశాలతో వారు పంపించిన బియ్యం నిత్యావసర వస్తువులతో కూడిన సామాగ్రిని శుక్రవారం మరిపెడ మండల ఇంచార్జులు ఏడెల్లి వెంకన్న,కారంపురి వెంకటేశ్వర్లు,సిరోలు ఇంచార్జి విష్ణు నాయక్ ల ఆద్వర్యంలో పంపిణీ చేయడం జరిగినది.అనంతరం మండల ఇన్చార్జి లు మాట్లాడుతూ...భూపాల్ నాయక్ ప్రజలు ఇబ్బందుల్లో ఉంటే చూసి ఊరుకోలేని గొప్ప మానవతావాది అని అన్నారు.సేవ చేయడంలో భూపాల్ నాయక్ ముందువరుసలో ఉంటారని అన్నారు.నియోజకవర్గ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండే నాయకులని అన్నారు.ఈ విపత్తు జరిగినదని తెలిసిన తక్షణమే సహాయక చర్యలు కొనసాగించాలని భూపాల్ నాయక్ సైన్యాన్ని ఆదేశించి వారికి అవసరమయ్యే నిత్యావసర వస్తువులు వితరణ చెపించారని అన్నారు. హరిబాబు,వెంకటరత్నం,వెంకటేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# సీజనల్ వ్యాధులపై మెడికల్ క్యాంపు నిర్వహణ

**- గుర్తూరు గ్రామం క్యాంపులో పాల్గొన్న డాక్టర్ రూప**





**తొలి అక్షరం/తొర్రూర్ రూరల్,సెప్టెంబర్6:** వర్షాకాలంలో కలుషితమైన నీటితో అంటూ వ్యాధులు సంభవించే ప్రమాదం ఉంది కాబట్టి ముందస్తు జాగ్రత్త గా జిల్లా కలెక్టర్, డీఎంహెచ్వో ల ఆదేశానుసారంతో తొర్రూర్ మున్సిపాలిటీ తో పాటు మండలంలోని వివిధ గ్రామాలలో,తండాలలో హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేసి ప్రజలకు డెంగ్యూ,మలేరియా,చికెన్ గున్యా,టైఫాయిడ్, విష జ్వరాలకు సంబంధించి ప్రతి ఒక్కరికి రక్త నమూనాలు సేకరించి వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందుల పంపిణీ చేయనైనది.అదేవిధంగా గ్రామాలలో నీటి నిల్వ ఉన్న మట్టి పాత్రలు కొబ్బరి బొండాలు టైర్లు మొదలైన వాటిలోని నీటిని తొలగించి దోమలు లేకుండా డ్రై డే కార్యక్రమంలో భాగంగా చేనైనది.ఈ కార్యక్రమంలో డాక్టర్ రూప,పంచాయతీ అధికారి పూర్ణచందర్ రెడ్డి,సెక్రటరీ అంజద్,మండల హెల్త్ సూపర్వైజర్ జిలకర రమేష్,మేరీ హెల్త్ అసిస్టెంట్ శ్రీను, సునీత,ఆశా కార్యకర్తలు కృష్ణవేణి,స్వరూప,రాజేశ్వరి, తదితరులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# కాకరవాయి సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్ మరమ్మత్తులు

**- పనిలో నిమగ్నమైన విద్యుత్ సిబ్బంది**

**- విద్యుత్ అధికారులకు సమాచారం ఇవ్వకుండా మరమ్మతులు చేపట్టకూడదు**



**తొలి అక్షరం/తిరుమలాయపాలెం,సెప్టెంబర్6:** తిరుమలాయపాలెం మండలం కాకరవాయి గ్రామంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఈదురు గాలులకు విద్యుత్ స్తంభంలు కాకరవాయి సబ్ స్టేషన్ వ్యాప్తంగా కూలిపోవడంతో రోడ్లపై ఇరువైపులో ఉన్న టౌన్ లైన్, 11 కెవి,33 కే వి లైన్ పొలాలలో విద్యుత్ స్తంభాలు విద్యుత్ తీగల నేలకొరవడంతో తక్షణమే స్పందించి విద్యుత్ అధికారులు తన సిబ్బందితో మరమ్మత్తు చర్యలు చేపట్టారు.గ్రామాలలో విద్యుత్తు అంతరాయం ఏర్పడకుండా విద్యుత్ శాఖ ఏడి కొక్య నాయక్,ఏఈ శంకర్ ఆదేశాల మేరకు స్పందించి కాకరవాయి విద్యుత్ సిబ్బంది తో మరమ్మత్తు చర్యలు చేపట్టారు.అనంతరం వారు మరమ్మతులు చేసిన ప్రాంతాల్లో ప్రజలకు విద్యుత్ పై జాగ్రత్తలు వర్షం వచ్చిన సమయంలో విద్యుత్ స్తంభాలను తాకరాదని.నీటిలో పడిన విద్యుత్ వైర్ల జోలికి వెళ్లకూడదన్నారు.భవన నిర్మాణ పనులు చేసేటప్పుడు విద్యుత్వైర్లకు దూరంగా ఉండటంతో పాటు,తడి చేతులు,తడి బట్టలతో విద్యుత్ పరికరాలు ముట్టుకోకూడదన్నారు.విద్యుత్ అధికారులకు సమాచారం ఇవ్వకుండా మరమ్మతులు చేయవద్దన్నారు.ఈ కార్యక్రమంలో లైన్ ఇన్స్పెక్టర్ యూసఫ్,లైన్మెన్ రవి, జూ.లైన్మెన్ గణేష్,లైన్మెన్ సలిగంటి లింగయ్య పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మ వర్ధంతి ఘనంగా నిర్వహించాలి

**- తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం జిల్లా కార్యదర్శ పున్నం సారయ్య**



**తొలి అక్షరం/నెల్లికుదురు సెప్టెంబర్6:** చిట్యాల(చాకలి) ఐలమ్మ 39వ వర్ధంతిని గ్రామ గ్రామాన ఘనంగా నిర్వహించాలని తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం జిల్లా కార్యదర్శి పున్నం సారయ్య పిలుపు నిచ్చారు.శుక్రవారం నెల్లికుదురు మండల కేంద్రంలోని తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం ఏర్పాటుచేసిన సమావేశానికి ముఖ్యఅతిథి హాజరయ్యి మాట్లాడుతూ....తెలంగాణ తల్లి వీరనారి, ఉద్యమమే ఊపిరిగా ఎట్టిచాకిరి విముక్తిని పారద్రోలి, భూమి కోసం భుక్తి కోసం పోరాడిన ధీశాలి, మన జాతిఆణిముత్యం,చాకలి ఐలమ్మ 39వ వర్ధంతిని ఈ నెల10న మంగళవారం రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా నిర్వహించలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వరిపెళ్లి, పూర్ణ చందర్,జిల్లా సహాయ కార్యదర్శి పొడకండి శేఖర్,మండల నాయకులు రత్నపురపు యాకయ్య, వీరభద్రం,వరిపెల్లి వెంకటేష్,రత్నపురపు భీమన్న తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న దేవిలాల్ సోదరులు: కాంగ్రెస్ నాయకులు

**తొలి అక్షరం/నర్సింహులపేట,సెప్టెంబర్6:** నర్సింహులపేట మండలం గోప తండా గ్రామపంచాయతీకి చెందిన రెండు కుటుంబాలు పూర్తిగా ఇటీవల కురిసిన వర్షానికి ఇంట్లోకి నీరు చేరడంతో బియ్యం నిత్యవసర వస్తువులు పూర్తిగా నీళ్లలో తడిసి ముద్దకాగా వారికి వాడుకునే నిత్యవసర వస్తువులు లేక ఇబ్బందులు పడుతున్న తరుణంలో గోపతాండ పార్టీ అధ్యక్షులు రాజేందర్ నాయక్ దేవి లాల్ సోదరులకు తెలియజేయగా తక్షణమే స్పందించి మనోహర హృదయంతో సామాజిక సేవకులు గిరిపుత్రులైన భూక్య దేవీలాల్ హరిలాల్ స్పందించి ఇరు కుటుంబాలకు 8000 నిత్యవసర సరుకులను అందించడం జరిగింది. ప్రకృతిలో కాలం ఇబ్బంది పెడితే ఎవరు ఏమి చేయలేరని సరియైన సమయంలో పేద కుటుంబాలను ఉన్నదాంట్లో కొంచెం పక్కవారికి సహాయం చేయడం మాకు మా తల్లిదండ్రులు నేర్పిన విద్య అని దేవీలాల్ హరిలాల్ అన్నారు.సేవే మార్గంగా ముందుకు వెళ్తా మని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొబ్బ సోమిరెడ్డి,సిర్ర సతీష్,మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు దసురు నాయక్,తాండ వాసులు పాల్గొన్నారు.



# శానిటేషన్‌పై ప్రత్యేక దృష్టి సారించాలి

**- తహసీల్దార్ కోడిచింతల రాజు - రావిరాలలో కొనసాగుతున్న వైద్య శిబిరం**





**తొలి అక్షరం/నెల్లికుదురు,సెప్టెంబర్6:** తుఫాన్ వరద తాకిడికి గురైన గ్రామాలపై ప్రత్యేక దృష్టి సారించాలని తహసీల్దార్ కోడి చింతలరాజు సూచించారు.శుక్రవారం మండలంలోని రావిరాల గ్రామంలో శ్రీరామగిరి పల్లెపకృతి దవాఖాన ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ రాజు మాట్లాడుతూ.... పకృతి విపత్కర పరిస్థితుల్లో అప్రమత్తంగా ఉండి వైద్య సేవలు అందించాలని కోరారు.ప్రజలకు పరిసరాల పరిశుభ్రతపట్ల అవగాహన కల్పిస్తూ చర్యలు చేపట్టాలని కోరారు.వైద్య శిబిరంలో గ్రామస్తులకు ఉచితంగా ఆరోగ్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేయాలని గ్రామంలో శానిటేషన్ నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ నాగేశ్వర్ రావు, డాక్టర్ లక్ష్మి నారాయణ,ఎంపీడీఓ బాలరాజు,స్పెషల్ ఆఫీసర్ మరియన్న,పిడీఎంఓటి డాక్టర్ సరిత, సూపర్వైజర్ సునీత,సహీన్ ఏఎన్ఎం రామనరసమ్మ, సునీత తదితరులు పాల్గొన్నారు.

## రాకాసి తండా వరద బాధితులకు అన్నదానం

**- ఔదార్యం చాటుకున్న మండల కాంగ్రెస్ నాయకులు పోట్ల కిరణ్**



**తొలి అక్షరం/తిరుమలాయపాలెం,సెప్టెంబర్6:** రాకాసి తండా వరద బాధితులకు అన్నదాన కార్యక్రమాన్ని మండల కాంగ్రెస్ నాయకులు పోట్ల కిరణ్ ఆధ్వర్యంలో శుక్రవారం అన్నదానం కార్యక్రమం నిర్వహించారు.ఇటీవల కురిసిన భారీ వర్షానికి వరద ప్రభావంతో కొట్టుకుపోయిన రాకాసి తండా ప్రజలు సర్వం కోల్పోయి రాకాసి తండాలో ఉంటున్న 300 మంది కి కాలే కడుపులతో పట్టెడన్నం కోసం ఎదురుచూస్తున్న బాధితులకు మేమున్నామంటూ భరోసాఇస్తు వారికి అల్పాహారంతో పాటు రెండు పూటలా కడుపునిండా కమ్మని భోజనం పెట్టి ఆకలి తీరుస్తున్నారు.పునరావాస కేంద్రంలో ఉంటున్న వారికే కాదు.వారి బంధువులకు కూడా కడుపునిండా భోజనం పెట్టి మానవత్వం చాటుకున్నారు.ఈ సందర్భంగా పోట్ల కిరణ్ మాట్లాడుతూ....వరద ప్రహానికి గురైన రాకాసి తండా ప్రజలకు అన్నదానం కార్యక్రమం నిర్వహించామని మరి కొంతమంది కూడా స్వచ్ఛందంగా రాకాసి తండా వరద బాధితులకు ముందుకు వచ్చి సహాయ కార్యక్రమాలు నిర్మించాలని కోరారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ పీవీ రామకృష్ణ, ఎంపీడీవో షేక్ సిలార్ సాహెబ్,ఎంపీఓ సూర్యనారాయణ,రెవెన్యూ ఇన్స్పెక్టర్ వీరయ్య,ఏపీఎం అలివేలుమంగా,రాకాసి తండ పంచాయతీ కార్యదర్శి అనుష,వివో ఏల జిల్లా అధ్యక్షురాలు వేల్పుల సుశీల, ఏనుగంటి యాకయ్య,చిప్పరపల్లి రమేష్,గాదరి రామకృష్ణ,గాదరి అనిత తదితరులు పాల్గొన్నారు.

# వరద బాధితులకు నిత్యావసర సరుకులు పంపిణీ చేసిన ఎంపీ రఘురాం రెడ్డి

**- అందరికీ అండగా ఉంటామని అభయం**



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(సాంబ)సెప్టెంబర్6:** ఇటీవల ఆకేరు వాగు ఉప్పొంగి ఖమ్మం రూరల్ మండలం కస్నాతండా ప్రజలు తీవ్రంగా నష్టపోగా ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి శుక్రవారం నిత్యావసర సరుకుల కిట్లను పంపిణీ చేశారు. బియ్యం,ఉల్లిగడ్డలు,పప్పు,ఉప్పు,కారం,వంట నూనె, టీ పొడి,పేస్టు,బ్రష్,జెట్ కాయిల్స్,దుప్పట్లతో కూడిన సంచులను అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీ రఘురాం రెడ్డి మాట్లాడుతూ.. అనుకోని వరద విపత్తుతో ప్రజలు చాలా ఇబ్బంది పడ్డారని వారందరికీ ప్రభుత్వం అండగా ఉంటుందని అన్నారు.సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి చేకూరుస్తామని తెలిపారు.వ్యక్తిగతంగా తాను కూడా సహాయ సహకారాలు అందిస్తానని అభయమిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు తుళ్లూరి బ్రహ్మయ్య,మాజీ మార్కెట్ చైర్మన్ మద్ది మల్లారెడ్డి, జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్,నాయకులు బానోతు పాపా నాయక్,యువజన నేత బానోతు ఉత్తేజ్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన చికెన్ సెంటర్ ప్రారంభం చేసిన జాటోత్ శ్రీనివాస్ నాయక్

**తొలి అక్షరం/పర్వతగిరి,సెప్టెంబర్6:** పర్వతగిరి మండలం సోమారం గ్రామానికి చెందిన ఎస్ కే అహ్మద్ నూతన చికెన్ సెంటర్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్ నాయక్,ఎస్టీ సెల్ కన్వీనర్ బానోత్ భాస్కర్, మైనార్టీ సెల్ నాయకులు ఎస్ కె.అక్బర్ పాషా, గోరుగుట్ట తండా మాజీ.సర్పంచ్ బానోత్ వెంకన్న, సోమారం మాజీ సర్పంచ్ లు ఎర్రుల శ్రీనివాస్,రాపాక రేణుక నాగయ్య,వడ్లకొండ ఎల్లగౌడ్,సోమారం మసీద్ సదర్ ఎస్కే.సర్దార్, ఎండీ నజీర్ తదితరులు పాల్గొన్నారు.





## మదర్ సాబ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వరద బాధితులకు అన్నదానం

**- ట్రస్ట్ చైర్మన్ సయ్యద్ ఇమామ్**




**తొలి అక్షరం/తిరుమలాయపాలెం,సెప్టెంబర్6:** వరద బాధితులకు ఆపన్నహస్తం 800 మందికి రూపాయి రూపాయి పోగేసుకున్న ఆస్తి అంత నీటిపాలైంది.చివరికి బుక్కెడు బువ్వ కోసం అలమటించాల్సిన పరిస్థితి.అలాంటి అన్నార్తుల కోసం నేనున్నానంటూ ముందుకు వచ్చింది హాజీ మదార్ సాబ్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ సయ్యద్ ఇమామ్. అతనికి తోడుగా నేను నీతో పాటు కదులుతానంటూ అవని డెవలపర్స్ ఎండీ చంద్రమౌళి ముందుకు వచ్చారు.ఈ రెండు సంస్థల ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లాలోని నయాబజార్,కాల్వ ఒడ్డు తదితర ప్రాంతాల్లో సర్వం కోల్పోయిన అభాగ్యులు సుమారు 800 మందికి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

## రాష్ట్ర కాంగ్రెస్ పిసిసి నూతన అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్‌కి శుభాకాంక్షలు

**తొలి అక్షరం/తిరుమలాయపాలెం,సెప్టెంబర్6:**తెలంగాణా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ పీసీసి అధ్యక్షుడిగా నియమితులైన మహేష్ కుమార్ గౌడ్ కి తిరుమలాయపాలెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బెల్లం శ్రీనివాస్ శుభాకాంక్షలు తెలిపారు.కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అభివృద్ధి చెందాలని మనసారా కోరుకుంటున్నట్లు చెప్పారు.



## చెన్నారావుపేట్ మండల ఎస్సైగా జి.రాకేష్ రెడ్డి బాధ్యతల స్వీకరణ




**తొలి అక్షరం/చెన్నారావుపేట,సెప్టెంబర్6:**చెన్నారావుపేట మండల కేంద్రం లోని ఇటీవలే బదిలీ పై నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన జి.రాజేష్ రెడ్డి.ఈ సందర్భంగా స్టేషన్లోని ఇతర సిబ్బంది నూతన ఎస్సైకి ఘన స్వాగతాన్ని తెలియ జేయడం జరిగింది అదేవిధంగా ఎస్సై జి.రాజేష్ రెడ్డి మాట్లాడుతూ....ప్రజల భద్రత,లా అండ్ ఆర్డర్కు గాని వ్యతిరేకంగా ఎవరు ప్రవర్తించిన శిక్ష అర్హులవుతారని అదేవిధంగా ప్రతి ఒక్కరు విధిగా తమ బాధ్యతగా మెలగాలని ఇది అందరి బాధ్యతని ఈ సందర్భంగా వారు తెలియజేశారు.

## లింగగిరి గ్రామంలో గుప్పుమంటున్న గుడుంబా

**- పర్యవేక్షణ లోపం వల్ల రెచ్చిపోతున్న గుడుంబా వ్యాపారులు**

**తొలి అక్షరం/చెన్నారావుపేట,సెప్టెంబర్6:** చెన్నారావుపేట మండల కేంద్రంలోని లింగగిరి గ్రామంలో గుడుంబా విక్రయాలు మూడు పువ్వులు ఆరు కాయలుగా జోరుగాసాగుతున్నాయి పల్లెల్లో అసలే నిఘావ్యవస్థ సరిగా లేనట్లుగా కొట్టొచ్చినట్టుగా కనబడుతుంది.అతిచిన్న వయసులోనే గుడుంబాలకు అలవాటు పడుతూకుటుంబాలను ఆరోగ్యాల ను విచ్చిన్నం చేసుకుంటున్నారు.అయితే గ్రామాల్లో ఎక్సైజ్ అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని అదేవిధంగా గుడుంబా స్థావరాలను కనిపెట్టాలని రవాణాను ఆపి ప్రజల ప్రాణాలతో చెలగాటలాడుతున్నటువంటి వారిని ఆపాలని ఈ దంద వ్యాపారాన్ని అంతమొందించాలని గ్రామాల్లో ని యువకులు బాధిత కుటుంబాలు సంబంధిత శాఖను వేడుకుంటున్నారు.



# గంజాయి అక్రమ రవాణాపై ఉక్కుపాదం

**- ఇద్దరు నిందితులు అరెస్ట్ - తొర్రూర్ సీఐ జగదీష్**



**తొలి అక్షరం/నెల్లికుదురు,సెప్టెంబర్6:** గంజాయి మారక ద్రవ్యాల అక్రమ రవాణా పై ప్రత్యేక దృష్టి సారించింది ఉక్కుపాదం మోపాడం జరుగుతుందని తొర్రూర్ సిఐ జగదీష్ హెచ్చరించారు. స్థానిక పోలీసు స్టేషన్ల లో మీడియా సమావేశంలో మాట్లాడుతూ... నెల్లికుదుర్ పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి అక్రమ రవాణా చేస్తున్న ఇద్దరు నిందితులను నెల్లికుదురు ఎస్సై రమేష్ బాబు సిబ్బందితో కలిసి పట్టుకోవడం జరిగిందన్నారు.నమ్మదగిన సమాచారం మేరకు మహబూబాబాద్ నుండి నెల్లికుదుర్ కు వస్తున్న ఆటోలో గంజాయి అక్రమ రవాణా చేస్తున్న బాబుల మాడి,(ఒడిశా) రతన్ బదాయి (ఒడిశా) రాష్ట్రానికి చెందిన ఇద్దరు నిందితులను అదుపులోకి తీసుకోవడం జరిగిందన్నారు.వారి వద్ద నుండి రూ.1,58,250 రూపాయలు విలువ గల 6.33 కేజీల నిషేదిత గంజాయిని స్వాదినం చేసుకోవడం జరిగిందన్నారు.నిందితులపై కేసు నమోదు చేసి రిమాండ్ తరలించడం జరిగిందన్నారు.ఈ కేసులో నిందితులను పట్టుకున్న ఎస్సై రమేష్ బాబు, సిబ్బందిని మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాధ్ కేకన్ ఐపిఎస్ అభినందించడం జరిగిందన్నారు.

# మట్టి గణపతులతోనే పర్యావరణ పరిరక్షణ



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(సాంబ), సెప్టెంబర్6:** వినాయక చవితి నిర్వహించడం సాంప్రదాయ బద్ధంగా ఆనవాయితీగా వస్తుంది.పర్యావరణానికి హానికరమైన రంగుల గణపతులను కాకుండా మట్టి గణపతులను పూజించి పర్యావరణాన్ని పరిరక్షించాలని మండలంలోని నిజాంపేట్ ఎంపీపీస్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు మోహన్ సింగ్ అన్నారు. శుక్రవారం పాఠశాల విద్యార్థులు భోజన విరామంలో మట్టి గణపతులను తయారు చేసి స్కూల్లో పిల్లలతో పాటు చుట్టుపక్కల ఉంటున్న మహిళలు కూడా అందజేశారు.ఈ సందర్భంగా మట్టి గణపతులను పూజిద్దాం పర్యావరణాన్ని కాపాడుదాం అని అవగాహన కల్పించారు.అనంతరం ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ....ప్రతి ఇంట్లో మట్టి గణపతిని పూజించి పర్యావరణాన్ని కాపాడాలని మట్టి గణపతులను ప్లాస్టర్ ఆఫ్ పారిస్ రకరకాల రసాయనాలతో తయారు చేసే విగ్రహాలు నీటిలో కరగడానికి చాలా సంవత్సరాలు పడుతుందని మనుషులకు గాని పశువులో గాని హానికరం, దాంతో పాటు ఆ నీరు కలుషితం అవుతుంది.ఆ నీరు తాగిన పశువులకు వివిధ రకాల వ్యాధులు సోకే అవకాశం ఉంటుందని తెలిపారు.చెరువు మట్టితో తయారు చేసే విగ్రహాలు నీటిలో తొందరగా కరగడంతో పాటు రైతులకు మేలు చేకూరుతుంది.పర్యావరణానికి కూడా ఎలాంటి హానీ జరగదనీ అన్నారు.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మేయర్ ధనరాజ్ యాదవ్,ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఆక్రమణ పట్టా చేసుకున్న వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి: ఆర్ఎస్పి డిమాండ్



**తొలి అక్షరం/పర్వతగిరి,సెప్టెంబర్6:** పర్వతగిరి మండలంలోని వడ్లకొండ గ్రామానికి చెందిన ఎర్ర మల్లయ్య అనే రైతు మరణించక ముందే మరణించినట్లుగా పత్రాలు సృష్టించి (1.025) ఒక ఎకరం 25 గుంటల వ్యవసాయ భూమిని అక్రమంగా పట్టా చేసుకున్న వ్యక్తిపై సహకరించిన వ్యక్తులు అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వరంగల్ జిల్లా కలెక్టర్ కి ఆర్ఎస్పి వరంగల్ జిల్లా కార్యదర్శి వల్లందాస్ కుమార్ ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా రైతు చనిపోక ముందే చనిపోయినట్లుగా పత్రాలు సృష్టించి ఆక్రమంగా పట్టా చేసుకోవడం హేమమైన చర్యగా భావించి కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు.పూర్తిస్థాయిలో సంబంధిత అధికారులు విచారణ జరిపించి నిరుపేద రైతుకు న్యాయం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. ఇలాంటి సంఘటనలు పునరువృతం కాకుండా చూడవలసిన బాధ్యత స్థానిక తాహసిల్దార్ అధికారులపై ఉందని ఆయన గుర్తు చేశారు.

# వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జల్ సంచయ్ జల భగీదరి ప్రారంభించిన ప్రధానమంత్రి నరేంద్ర మోడి

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),సెప్టెంబర్6:** ప్రధానమంత్రి నరేంద్ర మోడి జల్ సంచయ్ జల భగీదరి కార్యక్రమమును ఆన్లైన్ ద్వార ప్రారంభం చేశారు. "జల్ సంచయ్ జల భగీదరి" కార్యక్రమము గుజరాత్ ప్రభుత్వము జల మంత్రిత్వ శాఖ,భారత ప్రభుత్వం సహకారముతో ప్రారంభించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి జిల్లా అధికారులతో అడిషనల్ కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో హాజరైనారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి మాట్లాడుతూ...ఈ కార్యక్రమములో భాగముగా "నీటి హార్వెస్టింగ్ నిర్మాణాలు నిర్మించడం జరుగుతుందని తద్వారా ఇవి వర్షపు నీటిని సంరక్షిస్తాయి దీర్ఘఖాళిక నీటి స్థిరత్వాన్ని నిర్ధారిస్తాయని తెలిపారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమములో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి మధుసుధన్ రాజు, గ్రామిణాభివృద్ధి శాఖ,అడిషనల్ డిఆర్డిఓ,శాంతకుమారి,డిడి భూగర్భ జల శాఖ వి సురేశ్,పంచాయతి రాజ్ ఇంజనీర్లు పాల్గొన్నారు.





# అయ్యో పాపం వరద నీటిలో కొట్టుకుపోయిన రాకాసి తండా

**- కష్టకాలంలో ఆదుకున్న పంచాయతీ కార్యదర్శులు**

**- రాకాసి తండాలో ముమ్మరంగా పారిశుద్ధ్య కార్యక్రమాలు**





**తొలి అక్షరం/తిరుమలాయపాలెం,సెప్టెంబర్6:** ఇటీవల కురిసిన వర్షాలకు వరదలు ముప్పుకు గురైన సర్వం కోల్పోయిన రాకాసి తండాలో పారిశుద్ధ్య పనులు ఎంపీడీవో షేక్ సిలార్ సాహెబ్ ఆధ్వర్యంలో మండలంలో ఉన్న గ్రామపంచాయతీ కార్యదర్శులు పారిశుద్ధ్య కార్మికులు తోడ్పాటుతో పారిశుద్ధ్య పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి.ఇందులో భాగంగా గ్రామాల్లో మురికి కాలువలు శుభ్రం చేయడం, చెత్తను తొలగించడం,రహదారులపై గుంతలు పూడ్చడం తదితర పనులు చేపడుతున్నారు.రోడ్లు శుభ్రం చేయడంతో పాటు మురికి నీరు నిల్వ ఉండకుండా చర్యలు చేపట్టారు.ఇందులో భాగంగా గుంతల్లో దోమలు వృద్ధి చెందకుండా ఆయిల్ బాల్స్ వేయడం తదితర పనులు చేపట్టారు.పరిసరాలను పరిశుభ్రంగా చేస్తూ కష్టకాలంలో ఉన్న రాకాసి తండాను దగ్గరుండి చూసుకుంటున్న పంచాయతీ కార్యదర్శి అనూష తో పాటు మండలంలో ఉన్నటువంటి పంచాయతీ కార్యదర్శులు. ఈ కార్యక్రమంలో మండల తాహసిల్దార్ పివి రామకృష్ణ,ఎంపీడీవో షేక్ సిలార్ సాహెబ్,ఎంపీఓ సూర్యనారాయణ,పంచాయతీ కార్యదర్శులు అనూష, వినోద్ కుమార్,వెంకటరమణ,అఖిల్,రాజ్ కుమార్, రమేష్,అంజి,కోటి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణకు మట్టి గణపతులను పూజిద్దాం

**- మట్టి గణపతినే పూజిద్దాం**

**- చిన్ననాగారం ఆర్కే మెడికల్ షాప్ అధినేత మునిగంటి రమేష్**



**తొలి అక్షరం/ఇనుగుర్తి,సెప్టెంబర్6:** భావితరాలకు కాలుష్య రహిత సమాజాన్ని అందించేందుకు,పర్యావరణ పరిరక్షణకు ప్రజలు వినాయక చతుర్థికి మట్టి గణపతినే పూజించాలని ఇది ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యతని చిన్ననాగారం ఆర్కే మెడికల్ షాప్ అధినేత మునిగంటి రమేష్ పేర్కొన్నారు. ఈ సంద్భంగా ఆయన మాట్లాడుతూ...పర్యావరణాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత మన అందరిపై వుందని, ప్రజలు మట్టి గణపతినే పూజించాలని విజ్ఞప్తి చేశారు. వినాయక ప్రతిమలలో ప్లాస్టో పారిస్, థర్మోకోల్ వాడటం వలన అందులో ఉన్న రసాయనాలు పర్యావరణానికి హాని కలగడమే కాకుండా మంచినీటి చెరువులు, సముద్ర జలాలు కలుషితమవుతున్నాయని,వాయు కాలుష్యం ఏర్పడి ప్రతి జీవి ప్రాణహానికి కారణమవుతున్నాయన్నారు. ప్రకృతిని గౌరవించకపోవడం వలన మనం అనేక విపత్తులు చూస్తున్నామని,కాలుష్యంలో మనం అగ్రస్థానంలో ఉన్నామని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రతి కుటుంబం మన బాధ్యతగా భావించి మట్టి వినాయక ప్రతిమలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి పూజించాలని విజ్ఞప్తి చేశారు.మన బావి తరాలకు ఆరోగ్యవంతమైన జీవితం అందించేందుకు అందరూ సహకరించి కాలుష్య నివారణకు కృషి చేయాలని విజ్ఞప్తి చేస్తూ రాష్ట్ర ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేశారు.

# సీజనల్ వ్యాధులను అరికట్టాలి: డిఎం,హెచ్ఓ డాక్టర్ వెంకటరమణ



**తొలి అక్షరం/పర్వతగిరి,సెప్టెంబర్6:** వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కాజీపేట వెంకటరమణ పర్వతగిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని అమలవుతున్న ఆరోగ్య కార్యక్రమాలను పరిశీలించారు.అదేవిధంగా సిబ్బందితో సమావేశమై అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాలను ప్రజలకు చేరవేయాలని,విధుల పట్ల నిర్లక్ష్యం వహించకుండా ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండి వైద్య సేవలను అందించాలని కోరారు. ప్రస్తుతం వర్షాలు విస్తృతంగా కురుస్తున్నందున సీజనల్ వ్యాధులు ప్రభలే అవకాశం ఉందని దీనికిగాను మండల పరిధిలోని సంబంధిత అధికారులను సమన్వయం పరుచుకొని వ్యాధి నిరోధక కార్యక్రమాలను చేపట్టాలని తెలిపారు.అనంతరం మండల పరిధిలోని గోపనపల్లి గ్రామంలో నమోదైన డెంగ్యూ వ్యాధిగ్రస్తురాలు ఇంటిని క్షేత్రస్థాయిలో పర్యటించి పలు సూచనలు చేశారు.గ్రామంలో చేపడుతున్న ఆంటీ లార్వెల్ ఆపరేషన్ పైరిత్రం స్ప్రేను పరిశీలించారు.సాయంత్రం గ్రామపంచాయతీ సిబ్బంది సహకారంతో ఫాగింగ్ చేయాలని సూచించారు. గ్రామంలో చేపట్టిన వైద్య శిబిరాన్ని సందర్శించి వైద్య సిబ్బంది ఇంటింటి జ్వర సర్వే చేపట్టి జ్వర పిడుతుల నుండి రక్త నమూనాలు సేకరించి మందులను పంపిణీ చేయాలని తెలిపారు.అదేవిధంగా ప్రజలు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతను పాటించాలని కాచి చల్లా వడబోసిన నీటినే తాగాలని, నిల్వ ఉంచిన ఆహార పదార్థాలను తినకుండా తాజాగా చేసుకున్న వేడిగా ఉన్న పరిశుభ్రమైన ఆహార పదార్థాలను సేవించాలని తద్వారా సీజనల్ వ్యాధుల బారిన పడకుండా ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎం,హెచ్వో డాక్టర్ ఎన్ గోపాల్ రావు,స్థానిక వైద్యాధికారి డాక్టర్ ఉదయ్ రాజ్, ఇంచార్జ్ ఏఎంఓ మాడిశెట్టి శ్రీనివాస్,సబ్ యూనిట్ ఆఫీసర్ యాదయ్య,హెచ్ఇఓ మూసా మహమ్మద్, హెల్త్ సూపర్వైజర్ సదానందం,ఫార్మసిస్ట్ రాజేందర్, పిహెచ్ఎన్, హెచ్వి వసంత,ఏఎన్ఎంలు,ఆశా కార్యకర్తలు గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# యూసుఫ్ పేటలో మట్టిగణపతుల తయారీ




**తొలి అక్షరం/పాపన్నపేట,సెప్టెంబర్6:** పాపన్నపేట మండల పరిధిలోని యూసుఫ్ పేట ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఎన్జీసీ ఆధ్వర్యంలో మట్టిగణపతులను తయారు చేసి వాటి ప్రాముఖ్యతను తెలియజేశారు.ఈ సందర్భంగా పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు నర్సింలు మాట్లాడుతూ..... పర్యావరణానికి హాని కలగకుండా ప్రతి ఒక్కరూ మట్టి గణపతులను తయారు చేసి పూజించాలని విద్యార్థులకు సూచించారు. ఎన్జీసీ ఏకో క్లబ్ టీచర్ రాజేందర్, మాజీ సర్పంచ్ దాసు,శ్రీనివాస్,కనకయ్య,రఫీ,శ్రవణ్ కుమార్, పవన్,వీరేశం, ఏకో క్లబ్ లీడర్ సంరీన్ తదితరులు పాల్గొన్నారు.

# గర్భిణీ స్త్రీలు పరిపూర్ణ పౌష్టికాహారాన్ని తీసుకోవాలి



**తొలి అక్షరం/నర్సింహులపేట,సెప్టెంబర్6:** నర్సింహులపేట మండల కేంద్రంలో శుక్రవారం అంగన్వాడి నాలుగోవ సెంటర్ జిపి పరిధిలో పోషణ్అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి గ్రామపంచాయతీ కార్యదర్శి కే వెంకటేశ్వర్లు హాజరై,గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు పౌష్టికాహారం పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.అనంతరం నిర్వహించిన సామూహిక శ్రీమంతాలను నిర్వహించారు. అంగన్వాడి టీచర్ సమ్మెట లలిత మాట్లాడుతూ..పరిపూర్ణ పౌష్టికాహారంతీసుకోవడం ద్వారానేగర్భిణీ స్త్రీలుఆరోగ్యవంతమైన పిల్లలకు జన్మనిస్తారని తద్వారా అనే ఆరోగ్యమైన సమాజాన్ని నిర్మిస్తామనిఆమె తెలిపారు. అంగన్వాడి టీచర్లు,పల్లె దావఖాన వైద్యులు అన్వేష్,ఏఎన్ఎం ప్రసన్న కుమారిలు పాల్గొన్నారు.

# ఇంజనీరింగ్ విద్యార్థులకు అవగాహన ఇండక్షన్ సదస్సు

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు), సెప్టెంబర్6:** పట్టణంలోని ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థులకు అవగాహన ఇండక్షన్ కార్యక్రమాన్ని ప్రిన్సిపల్ డాక్టర్ బలరాం నాయక్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రాంచందర్ నాయక్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ...ఇంజినీరింగ్ విద్యార్థులు సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించుకోవాలని, ప్రఖ్యాత సంస్థలు, యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ తదితర సంస్థలు అందించే సర్టిఫికెట్ కోర్సులు చేయాలని, కళాశాలలో చదివే రోజుల్లో చేసే అదనపు కృషి విద్యార్థులకు ఉత్తమ కెరీర్తో పాటు అనేక అవకాశాలను అందిస్తుందని అన్నారు.ఈ సందర్భంగా తన చిన్నతనంలో చదువు కోసం పడిన కష్టాలను గుర్తుచేసి తన జీవితకాల పోరాటాలు తన జీవితంలో వైఫల్యాలు మరియు విజయాలను పంచుకున్నారు.ఈ సందర్భంగా యువ ఇంజినీరింగ్ విద్యార్థులకు అద్భుతమైన సూచనలు, సలహాలు ఇచ్చారు. అనంతరం ఎన్ఐటీ వరంగల్ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ శంకర్ మాట్లాడుతూ...తెలుగు మీడియం సమస్యల వంటి సాధారణ గ్రామీణ నేపథ్య విద్యార్థులు భవిష్యత్ జీవితంలో విజయవంతమైన వ్యక్తిగా మారడానికి సమస్యలను అధిగమించి విజయవంతంగా తమ కెరీర్ మార్చుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్సై సునంద,కురవి ఎస్సై సతీష్ పాల్గొని విద్యార్థులకు తమ విద్యా జీవితం అనుభవాలను వివరిస్తూ జీవితంలో ప్రతి విద్యార్థి ఉన్నతంగా చదివి విజయాలకు చేరువవ్వడానికి కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.





## బాధితకుటుంబాన్ని పరామర్శించిన స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి

**తొలి అక్షరం/పర్వతగిరి,సెప్టెంబర్6:** పర్వతగిరి మండల కేంద్రంలోని ఇటీవల వరంగల్ మాజీ కార్పొరేటర్ అయిన పిన్నింటి దశరథమ రావు మరణించిన విషయం విందితమే విషయం తెలుసుకొని వారి కుటుంబాన్ని పరామర్శించిన స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి వారి వెంట కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు పిన్నింటి అనిల్ రావు,మండల అధ్యక్షుడు జాటోత్ శ్రీనివాస్ నాయక్,జూలపల్లి సంపత్ రావు,టౌను అధ్యక్షులు కూసం రామచందర్,మాజీ ఎంపిటిసి మహేంద్ర, సర్వర్, ఎస్.కె మొహమ్మద్ అలీ,ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు భాస్కర్ నాయక్, లచ్చు నాయక్,భూషయ్య, షేక్ సుల్తానా,పోకల శంకర్,సాంబయ్య వివిధ గ్రామ పార్టీ అధ్యక్షులు ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వికాస్ స్కూల్ కరస్పాండెంట్,ప్రిన్సిపాల్‌నీ సన్మానించి తొలి అక్షరం దినపత్రిక స్టేట్ బ్యూరో పస్తం సాంబ








**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(సాంబ)సెప్టెంబర్6:** ఉపాధ్యాయ దినోత్సవం సంధ్భంగా శుక్రవారం తొర్రూర్ డివిజన్ కేంద్రంలోని వికాస్ పాఠశాల కరస్పాండెంట్ తాళ్లపల్లి రమేష్, ప్రిన్సిపాల్ వేణుమాధవ్ లను శాలువాతో తొలి అక్షరం దినపత్రిక స్టేట్ బ్యూరో సీనియర్ రిపోర్టర్ పస్తం సాంబ సన్మానించారు.

## ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు..

### - వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి



**తొలి అక్షరం/హనుమకొండ ప్రతినిధి, సెప్టెంబర్ 6 :** వినాయక చవితి పర్వదినం సందర్భంగా వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య, మాజీ ఉప ముఖ్యమంత్రి స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ఈ వినాయక చవితి పర్వదినాన్ని ప్రజలంతా కుటుంబసమేతంగా భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలన, సకల కార్యాలకు ప్రథమ పూజ చేసేది.. పూజించేది విగ్నేశ్వరున్నే అని చెప్పారు. విగ్నేశ్వరుని అనుగ్రహముతో విఘ్నాలు తొలిగి అన్నింటా శుభం చేకూరాలని ఆకాంక్షించారు. వినాయక నవరాత్రోత్సవాలను రాజకీయాలు, కులాలకు అతీతంగా ప్రశాంత వాతావరణంలో ఘనంగా జరుపుకోవాలని అభిలషించారు. రాష్ట్ర ప్రజలకు అన్ని విఘ్నాలు తొలిగిపోయి పాడి పంటలు సమృద్ధిగా పండాలని, సుఖ శాంతులతో వర్థిల్లాలని బొజ్జ గణపయ్యను వేడుకున్నారు. ప్రతి ఒక్క ఇంటిలో మట్టి గణపతి ప్రతిమను పూజించాలన్నారు. మట్టి గణపతి పూజించడం ఎంతో శ్రేష్టమని చెప్పారు. పర్యావరణాన్ని పరిరక్షణతో దేవుణ్ణి పూజించాలని పిలుపునిచ్చారు.



# సివిల్ సప్లైలో అవకతవకలపై హైకోర్ట్‌లో పిల్ దాఖలు

- విచారణ చేపట్టిన హైకోర్ట్ చీఫ్ జస్టిస్ దర్మాసనం
- నాలుగు వారాల్లో కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వ అదికారులకు ఆదేశించిన హైకోర్టు
- బీఆర్ఎస్ నేత పెద్ది సుదర్శన్ రెడ్డి

**తొలి అక్షరం/నర్సంపేట,సెప్టెంబర్6:** నియోజకవర్గంలోని సివిల్ సప్లైలో అవక తవకల పై బీఆర్ఎస్ ఆరోపణలు చేస్తున్నా బిడ్డర్ల కాలపరిమితి పొడిగించడం ప్రభుత్వమే అక్రమాలకు లైసెన్స్ ఇచ్చినట్టన్న బీఆర్ఎస్ నేత పెద్ది సుదర్శన్ రెడ్డి కదులుతున్న డొంక 1100 కోట్ల ప్రభుత్వ సొమ్ము అక్రమార్కుల పాలు.బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పెద్దిసుదర్శన్ రెడ్డి ఆరోపించారు.వివరాల్లోకి వెలితే కాంగ్రేస్ ప్రభుత్వం వచ్చాక తెలంగాణ సివిల్ సప్లైకార్పో రేషన్ లో బారీస్కామ్ టెండర్ విలువ కంటే అదనంగా డబ్బులు వసూలు చేస్తున్నారని తద్వారా రాష్ట్ర ప్రభుత్వ ఖజనా ఖాళీ అవుతుందని హైకోర్టో పిల్(ప్రజాప్రయోజన వాజ్యం) దాఖలు చేసిన బీ ఆర్ఎస్ సీనియర్ నేత,మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి.పిల్ నంబర్ 34/24 తెలంగాణా హైకోర్ట్ చీఫ్ జస్టిస్ ముందు పిల్ విచారణకు వచ్చింది.పిల్ సందర్బం గా వాదనలు విన్న దర్మాసనం అందులో భాద్యులుగాచేర్చిన అందరికి నోటీసులు జారీ చేయండని ఆదేశాలిచ్చిందనీ అని తెలియజేశారు. అలాగేనాలుగు వారాల సమయంలో కౌంటర్ దాఖలు చేయాలని దర్మాసనం తెలిపింది.క్వింటాల్ కు 2007 రూపాయలకు టెండర్ వేసి రాష్ట్ర ప్రభు త్వానికి 2007 రూపాయలే డబ్బులు చెల్లిస్తూదాన్యం వేసిన బిడ్డర్స్ నాలుగు ఏజెన్సీలు మిల్లర్ల దగ్గర ఉన్న దాన్యం ఎత్తకుండా,బ్యాంకు ఎకౌంట్ లద్వారా 2230 రూపాయలు వసూలు చేస్తున్నారు అందుకు సంబందించిన పూర్తి ఆదారాలు ఫిల్ లో దాఖలు చేసిన పెద్ది సుదర్శన్ రెడ్డి క్వింటాల్ కు223, ఒకటన్నుకు2230రూపాయలు అందనంగా వసూల్ చేస్తు న్న ఎజెన్సీలు.38 లక్షల మెట్రిక్ టన్నుల దాన్యం టెండర్ పద్దతిలో ప్రభుత్వం ఈ నాలుగు ఏజెన్సీలకు కట్టబెట్టింది.ప్రభు త్వంఏజెన్సీ మద్య జరిగిన టెండర్ అగ్రి మెంట్ పొందు పరిచిన టర్మ్%ం%కండిష న్స్ లో కూడా 874 కోట్ల వాయిలషన్స్ జరిగాయి.అందులో ముఖ్యంగా దాన్యం ఎత్తకుండానే మిల్లర్ల దగ్గర డబ్బులు వసూలుచేస్తున్నారుఅదనపు డబ్బులు బిడ్డర్ తీసుకుని టెండర్ డబ్బులు మాత్రమే సివిల్ సప్లైకార్పోరేషన్ కు చెల్లిస్తున్నారు.మిల్లర్లు దగ్గర డబ్బులు వసూలు చేసిన తర్వాతనే దాన్యం రిలీజింగ్ ఆర్డర్ ప్రభుత్వం ఇస్తుంది దాన్యం ఎత్త కపోవడం ద్వారా మార్కెట్ ఫీజ్ ప్రభుత్వం నష్టపోతుంది.మార్కెట్ ఫీజ్ సైతం టెండర్ పొందిన ఏజెన్సీ కట్టాలని రూల్ ఉంది హమాలీ చార్జెస్ ట్రాన్స్ పోర్టార్జీలు సైతం సంబందిత ఏజెన్సీలకు మిగులుతున్నాయి.దాన్యం ఎత్తకుండా కేవలం డబ్బుల తతంగమే నడవటం అది పూర్తి చట్టవిరుద్దం.భుత్వానికి మద్య అగ్రిమెంట్ లో ప్రభుత్వానికి డబ్బులు చెల్లించిన అనంతరమే దాన్యం విడుదల ఆర్డర్, దాన్యాన్ని లిఫ్ట్ చేయాలని స్పష్టం గా ఉంది.బిడ్డర్ ప్రభుత్వానికి డబ్బులు చెల్లించకుండా పూర్తి చట్టవిరుద్దంగా వ్యవహరిస్తున్నట్టు బీఆర్ఎస్ పార్టీ రాతపూర్వకంగా పిర్యాదు చేసింది. అయినప్పటికి ప్రభుత్వం అదికారులు వారికున్న 90రోజుల వాలిడిటి పిరియడ్లోపే పిర్యాదు చేసినప్పటికి అదికారులు, ప్రభుత్వంపట్టించుకోలేదు.ఈ వ్యవహారంలో పెద్దల హస్తం ఉందని,టెండర్ కాలపరిమితి ముగిసినా మళ్ళి వారికే రెండు కాలపరిమితిని పెంచడం నిబందనలకు విరుద్దం.అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న వారిపై ఎలాంటి చర్యలు తీసుకోక పోవడం దీనివెనక పెద్దలు ఉన్నారని అర్థంఅవుతుంది.టెండర్లకు విరుద్దంగా అక్రమ వసూళ్ళు ఇటివల సన్నబియ్యం టెండర్లలో నిర్ణయించిన దర ఇవన్నీ బేరిజు వేసుకుంటే దాదాపు 1100 కోట్ల రూపాయల నష్టం ప్రభుత్వానికి వస్తుంది..అదనపు వసూళ్ళు మాత్రం ప్రైవేటు వ్యక్తులకువస్తున్నయ్ అని ప్రెవేటుగా వసూలు చేసిన సొమ్ము ప్రభుత్వానికే రావాలి,సివిల్ సప్లై కార్పోరేషన్ కు చెందాలని,కార్పోరేషన్ నిలబడాలని భవిష్యత్ లో రైతులకు మద్దతుదరను చెల్లించే శక్తి కార్పోరేషన్ కోల్పోకూడదని అలా జరగాలంటే ఇలాంటి నష్టాలను ఆక్రమనలను అరికట్టాలని,వసూలైన డబ్బులను కార్పోరేషన్.కువచ్చేవిదంగా ఆదేశాలివ్వాలని తెలంగాణ రాష్ట్ర హైకోర్ట్ ను ఆశ్రయించిన బీఆర్ఎస్ నేత పెద్ది సుదర్శన్ రెడ్డి.పెద్ది సుదర్శన్ రెడ్డి వేసిన ఫిల్ పై వాదనలువిన్నదర్మాసనం,నాలుగు వారాల్లో సమాదానం చెప్పాలని,కౌంటర్ దాఖలు చేయాలని సంబందిత అదికారులకు కోర్టు ఆదేశించింది.



# మెదక్ పార్లమెంట్ నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్ధాలి

- ఏంపీ రఘునందన్ రావు

అధికారులు సమన్వయంతో పని చేయాలి
ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగ పరుచుకునేలా చూడాలి
రెండుపడక గదుల ఇళ్లకేటాయింపును పునఃపరిశీలించి అర్హులకు అందేలా చూడాలి
వికలాంగులకుఉపకరణాలు అందించాలి
మెదక్ ప్రభుత్వ వైద్య కలశాల కోసం కృషి చేస్తా

- మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు




**తొలి అక్షరం/మెదక్,సెప్టెంబర్6:** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా అమలయ్యే సంక్షేమ పథకాలు సకాలంలో లబ్దిదారులకు అందేలా చూడాలని మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు సూచించారు.శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లా అభివృద్ధిపై కో- ఆర్డినేషన్ సమావేశానికి ఎంపీ రఘునందన్ రావు అధ్యక్షత వహించారు. జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, మెదక్ మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్, డి ఆర్ డి ఓ శ్రీనివాసరావు సంబంధిత విద్య, వైద్యం వ్యవసాయం ఇరిగేషన్ ఆర్డబ్ల్యూఎస్, పంచాయతీరాజ్ సివిల్ సప్లై, హౌసింగ్, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంబంధిత శాఖల సమగ్ర సమాచారాన్ని ఆయా శాఖల అధికారుల ద్వారా తెలుసుకున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రణాళిక ప్రకారం ప్రజా పయోగార్థం అమలుచేసే ప్రతి పథకం గురించి ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు, అవి అర్హులైన లబ్ధిదారులకు అందేలా అధికారులు చూడాలని అన్నారు. యం.జి.యన్.ఆర్.ఈ.జి.యస్ పథకం ద్వారా జిల్లాలో గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణలు చేయాలన్నారు. జిల్లాలోఇప్పటి వరకు కేటాయించిన రెండు పడక గదులు అర్హులకు అందాయా సమీక్షించి అర్హులకు పట్టాలనుఅందించే పనులు చేపట్టాలన్నారు. నిర్మాణాలుపూర్తయి పంపిణీకి సిద్ధంగా ఉన్న వాటిని అసలైన లబ్ధిదారులకు అందించాలని సూచించారు. రాజీవ్ఆరోగ్య శ్రీ వైద్య సేవలు రోగులకు అందించడంలో ప్రైవేటు ఆసుపత్రులు ఇబ్బందులకు గురి చేయకుండాచూడాలని, టి దయాగ్నోస్టిక్ కేంద్రాన్ని, ఆసుపత్రులలో అధికారులు తనిఖీలు చేపట్టాలన్నారు. జిల్లాలోడెంగ్యూ, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలని, అన్ని ఆరోగ్య కేంద్రాల్లోఅవసరమైన మందులు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. సదరం క్యాంప్ నిర్వహించాలని, సమాచారం పక్కగా ప్రజలకందించాలన్నారు. మెదక్ మెడికల్ కాలేజీ ఏర్పాటుకు జిల్లా కలెక్టర్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వా నివేదిక అందించి కేంద్ర హెల్త్ సెక్రెటరీని సంప్రదించి శక్తి వంచన మేరకు కృషి చేస్తారన్నారు. మెదక్ మున్సిపాలిటీలో శానిటేషన్ విషయంలో పకడ్బందీగా చర్యలు చేపట్టాలన్నారు.సెయిల్ హెల్త్ కార్డు కోసం నర్సింగ్ మండలన్ని పైలాట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేశాం..రైతుల సమస్యలు,ధరణి సమస్యలు క్షేత్రస్థాయిలో పరిష్కరించాలని సూచించారు. జాతీయ రహదారుల విషయంలో టెంపుల్ దగ్గర పది పిట్ల రోడ్ ఉన్నపుడు టెంపుల్ విషయంలో ని ా న ు స ా ల ం గా వ్యవహరించాలన్నారు.మన ఊరు మన బడి కింద పూర్తయిన మనోహరబాద్ ,యవాపూర్ పాఠశాలలు క్షేత్రస్థాయిలో సందర్శిస్తానన్నారు. మెదక్ మెడికల్ విషయంలో కాలేజి నివేదిక జిల్లా కలెక్టర్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి వెళ్ళిందనీరాష్ట్ర ప్రభుత్వం నుండి నివేదిక తీసుకొని త్వరలోనే కేంద్రం హెల్త్ సెక్రటరీ ని కలిసి వచ్చేలా చూస్తామని తెలిపారు. ఈ దిశా కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ దిశా కమిటీ లో పార్లమెంట్ సభ్యులు చర్చించిన అంశాలను సంబంధిత శాఖల ద్వారా సమావేశాలు నిర్వహించుకుని తగు ఆదేశాలు జారీ చేస్తూ నిర్దేశిత గడువు తేదీలోగా నివేదికలు తయారు చేసుకుని పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు.ప్రజావాణి పెండింగ్ దరఖాస్తులు విషయంలో ప్రభుత్వ అర్హతలను మేరకు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు ధరణి భూ సమస్యలు అదనపు కలెక్టర్ రెవిన్యూ ద్వారా పరిక పరిష్కరిస్తున్నామని వివరించారు.ఈ కార్యక్రమంలో తూప్రాన్ మున్సిపల్ చైర్మన్ మామిడ్ల జ్యోతి కృష్ణ,నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ అశోక్ గౌడ్ ,అదికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# వీరనారి చాకలి ఐలమ్మ జయంతి ఉత్సవాలకు ఘనంగా ఏర్పాట్లు

- పాలకుర్తి చాకలి ఐలమ్మ స్మారక భవనానికి స్థల పరిశీలన చేయాలని అధికారులకు ఆదేశాలు
- చాకలి ఐలమ్మ జయంతి ఉత్సవాలు,వర్ధంతి కార్యక్రమం కోసం కోసం 15 లక్షలు విడుదల చేసిన బీసీ సంక్షేమ శాఖ



**తొలి అక్షరం/హైదరాబాద్ , సెప్టెంబర్ 6:**ఈనెల 26 వ తేదిన తెలంగాణ ఉద్యమకారిణి, వీరవనిత తొలి భూ పోరాటానికి నాంది పలికిన వీరమాత, సామాజిక ఆధునిక పరిణామానికి నాంది పలికిన స్త్రీ ధైర్యశాలి చాకలి ఐలమ్మ జయంతి ఉత్సవాలను అధికారికంగా ఘనంగా నిర్వహించడానికి ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తుందని రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. 2022 నుండి తెలంగాణ ప్రభుత్వం ఐలమ్మ జయంతిని అధికారికంగా నిర్వహిస్తోంది. ప్రజా పాలన లో కాంగ్రెస్ ప్రభుత్వం చాకలి ఐలమ్మ జయంతి ఉత్సవాలపై మంత్రి పొన్నం ప్రభాకర్ అధ్యక్షతన సమీక్షా సమావేశం జరిగింది. సమీక్షా సమావేశంలో షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ,రాష్ట్ర వ్యాప్తంగా ముఖ్యమైన రజక నేతలు పాల్గొన్నారు.చాకలి ఐలమ్మ జయంతి ఉత్సవాలు, వర్ధంతి కార్యక్రమం కోసం బీసీ సంక్షేమ శాఖ 15 లక్షల రూపాయలు కేటాయించింది. అందులో ఈనెల 26 న రవీంద్ర భారతిలో జరిగే జయంతి కార్యక్రమాల కోసం 12 లక్షల రూపాయలు కేటాయించగా, 10 వ తేది జరిగే వర్ధంతి కార్యక్రమం కోసం 3 లక్షలు కేటాయించారు.ఉత్సవాల కోసం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చైర్మన్ గా 40 మందితో కూడిన ఒక కమిటీని ఏర్పాటు చేశారు. పాలకుర్తి లో చాకలి ఐలమ్మ స్మారక భవన నిర్మాణానికి ఉన్న అనువైన స్థలాలను అధికారులతో పరిశీలించాలని పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి కి సూచించారు. ఇప్పటికే ఉన్న చాకలి ఐలమ్మ విగ్రహ రోడ్డు పనుల నేపథ్యంలో తొలగించిన గద్దె నిర్మాణం ఇతర ఏర్పాట్లను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ నెల 26 వ తేదీన ప్రభుత్వం తరుపున రవీంద్ర భారతిలో అధికారికంగా చాకలి ఐలమ్మ జయంతి ఉత్సవాలు జరుపుకోవడంతో పాటు భూమి కోసం, భుక్తి కోసం,విముక్తి కోసం ఆమె త్యాగం గ్రామగ్రామాన తెలిసేలా అన్ని గ్రామాల్లో ఉత్సవాలు జరపాలని కమిటీ సభ్యులకు మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు.